## సర్కిల్లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చేయ్యండి.




తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 29 మార్చి 2025 | పేజీలు-18

# రైజింగ్‌లో రియల్ రంగం



హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ దారుణంగా పడిపోయిందన్నది కేవలం ప్రచారం మాత్రమే. ధరలు ఏ మాత్రం తగ్గలేదు. కొనుగోళ్లు కొంత వరకూ తగ్గి ఉండవచ్చేమో కానీ, ఇతర నగరాలకంటే హైదరాబాద్‌లో స్థిరపడాలనుకునే వారి సంఖ్య ఈరోజుకు కూడా ఎక్కువగా కనపడుతుంది. ఎందుకంటే అవుటర్ రింగ్ రోడ్డు దగ్గర, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాంతంలోనూ భూముల ధరలు ఏమాత్రం తగ్గడం లేదన్నారు. ఇందుకు ఒకఉదాహరణ చెప్పాలంటే తెల్లాపూర్ లో చదరపు గజం ధర ఎనభై వేల రూపాయలు పలుకుతుంది.



2



# కేబినెట్‌కు ఎస్సీ వర్గీకరణ గండం

హైదరాబాద్

తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఎవరెవరికి బెర్తులు దక్కబోతున్నాయో పేర్లు కూడా ప్రకటిస్తారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ క్లైమాక్స్‌లో ట్విస్ట్ రేంజ్‌లో..హస్తం పార్టీలో మాల,మాదిగల పంచాయితీ షురూ అయింది. ఇప్పటికే మాలలకు పలు పదవులు ఇచ్చారని, మళ్లీ వారికే ఇస్తామంటే ఎలా అంటూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు. తమ వర్గానికి కూడా అవకాశం ఇవ్వాలంటూ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో పలువురు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు అధిష్టానం పెద్దల దగ్గర విన్నవించేందుకు ఢిల్లీకి వెళ్తున్నట్లు టాక్. ఇప్పటికే ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ - మిగతా2లో

# రైజింగ్‌లో రియల్ రంగం

**హైదరాబాద్**

హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ దారుణంగా పడిపోయిందన్నది కేవలం ప్రచారం మాత్రమే. ధరలు ఏ మాత్రం తగ్గలేదు. కొనుగోళ్లు కొంత వరకూ తగ్గి ఉండవచ్చేమో కానీ, ఇతర నగరాలకంటే హైదరాబాద్‌లో స్థిరపడాలనుకునే వారి సంఖ్య ఈరోజుకు కూడా ఎక్కువగా కనపడుతుంది. ఎందుకంటే అవుటర్ రింగ్ రోడ్డు దగ్గర, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాంతంలోనూ భూముల ధరలు ఏమాత్రం తగ్గడం లేదన్నారు. ఇందుకు ఒకఉదాహరణ చెప్పాలంటే తెల్లాపూర్ లో చదరపు గజం ధర ఎనభై వేల రూపాయలు పలుకుతుంది. నిజానికి రియల్ ఎస్టేట్ రంగం ఏ మాత్రం పడిపోయినా భూముల ధరలు పెరగవు.కనీసం స్థిరంగానైనా కొనసాగేవని రియల్ ఎస్టేట్ వ్యాపారులే చెబుతున్నారు.అయితే అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రభావం కొంత రియల్ ఎస్టేట్ పై పడిందని కొందరు అంగీకరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయిన తర్వాత ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు భారతీయ కుటుంబాలపై ఎక్కువగా ప్రభావం చూపాయి. దీంతో కొంత కొనుగోళ్లు ఈ ఏడాది జనవరి నెల నుంచి కొంత తగ్గింది వాస్తవమే అయినా పూర్తిగా పడిపోయాయన్నది అవాస్తవమని, కేవలం బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు తప్పించి ఇంకా ధరలు భవిష్యత్ లో పెరుగుతున్నాయని తెలిపారు. ఇక ఫ్యూచర్ సిటీ సమీపంలోనూ ఇటీవల భూముల ధరలకు రెక్కలు వచ్చాయని, అక్కడ ఎకరం పొలం ధర యాభై లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకూ పలుకుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల కల్లా హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం నిత్యం రైజింగ్ లోనే ఉందని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు చెబుతున్నారు. బెంగళూరు నగరంలో కనీసం యాభై లక్షలకు డబుల్ బెడ్ రూం కొనలేని పరిస్థితి ఉందని, అక్కడి ట్రాఫిక్ తో పాటు తాగునీటి ఇబ్బందులు, భూగర్భజలాలు ఎండిపోవడం, వర్షాకాలంలో మునిగిపోవడం వంటివి హైదరాబాద్ లో లేని కారణంగా ఎక్కువ మంది స్థిరాస్థిపై పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అదే సమయంలో చెన్నై లాంటి నగరంలోని వాతావరణం కూడా సహకరించకపోవడంతో ఇప్పటికీ రియల్ ధరలు ఏమాత్రం తగ్గలేదని బిజినెస్ నిపుణులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు కొత్త వెంచర్లు పుట్టుకొస్తుండటమే ఇందుకు ఉదాహరణ అని అంటున్నారు. ఈ రెండు నగరాలు పరిధికి మించి విస్తరించడం కూడా హైదరాబాద్ లో కొనుగోళ్లు పెరగడానికి కారణంగా చెబుతున్నారు. అయితే హైడ్రా వచ్చిన తొలినాళ్లలో కొంత రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఇప్పుడు అన్నీ సరిచూసుకుని, న్యాయవాదులతో సరి చూపించుకుని కొనుగోలు చేసేవారి సంఖ్య ఎక్కువగా కనపడుతుందని తెలిపారు. మరోవైపు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి భూముల విలువ పెరుగుతుందని మంత్రి చెప్పిన తర్వాత గత రెండు రోజుల నుంచి రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. గతంలో ఎన్ఆర్ఐలు కొంత ఇక్కడ ఆస్తులు కొనుగోలు చేసేందుకు వెనుకంజ వేసినా తర్వాత తిరిగి గత రెండు నెలల నుంచి పుంజుకోవడంతో రియల్ ఎస్టేట్ రంగం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లితుందని, అయితే అన్ని సదుపాయలను, న్యాయపరంగా చిక్కులు ఏమీ లేవని తెలుసుకున్న తర్వాత మాత్రమే కొనుగోలు చేస్తున్నందున కొంత ఆలస్యమవుతుందని రియల్ రంగ నిపుణులు అంటున్నారు.

### 9 ప్లాట్ల వేలం రద్దు

హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు వేలం వేసిన ప్లాట్ల వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ప్లాట్లు వేలంలో సొంతం చేసుకున్న కొందరు డబ్బులు కట్టకపోవడంతో వేలం రద్దు చేయాలని హౌసింగ్ బోర్డు తాజాగా డిసైడ్ అయింది. గతేడాది డిసెంబరులో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో మిగిలిన ప్లాట్లను వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 72 ప్లాట్లను వేలం వేయాలని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల 44 ప్లాట్లకు మాత్రమే వేలం వేశారు. వాటిలో కేవలం 19 ప్లాట్లు మాత్రమే అమ్ముడుపోయాయి.పశ్చిమ జోన్‌లో మొ?త్తం 12 ప్లాట్లు అమ్ముడుపోగా.. వాటిలో 9 ప్లాట్ల వేలం రద్దు చేయాలని అధికారులు తాజాగా నిర్ణయించారు. రూల్స్ ప్రకారం.. వేలంలో ప్లాటు దక్కించుకున్న వారు అయిదు రోజుల్లో 25 శాతం డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన డబ్బు రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాలి. కానీ ముగ్గురు మాత్రమే పూర్తి డబ్బును చెల్లించారు. మిగిలిన వారు కొంత డబ్బు కట్టి వేలంలో పాల్గొన్నారు. ప్రస్తుతం వేలంపై తెలంగాణ హైకోర్టులో కేసు నడుస్తోంది. కోర్టు తీర్పు వచ్చాక రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులు అనుకుంటున్నారు. వేలం జరిగి రెండు నెలలు అయినా.. 9 మంది 25 శాతం కూడా డబ్బు కట్టలేదు. అందుకే ఆ ప్లాట్ల వేలం రద్దు చేయాలని తాజాగా నిర్ణయించారు. డబ్బులు చెల్లించిన వారికి నోటీసులు పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు.నోటీసులు జారీ చేసే ప్రక్రియ మొదలుపెట్టినట్లు తెలిపారు.ప్లాట్ల వేలంపై వివాదం.. అయితే, హౌసింగ్ బోర్డు ప్లాట్ల వేలంపై వివాదాలు నెలకొన్నాయి. గతేడాది వేలంపాట జరగ్గా.. ఫేజ్-15 నివాసితులు వ్యతిరేకించారు. వారు ప్లాట్ల వేలాన్ని నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. వేలం వేసిన భూమిలో కొంత భాగాన్ని రోడ్డు విస్తరణ కోసం కేటాయించారని.. నిబంధనలను ఉల్లంఘించి ప్లాట్లను విక్రయిస్తున్నారని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. మొదట 80 నుండి 100 అడుగులకు రహదారిని విస్తరించాలని అనుకున్నా ప్రతిపాదిత రహదారిలోని 10 అడుగులను అమ్మకానికి పెట్టారని పేర్కొన్నారు. దీనిపై ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తోంది. ఈ కేసు పూర్తయిన తర్వాత ప్లాట్లు దక్కించుకున్నవారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

# కేబినెట్‌కు ఎస్సీ వర్గీకరణ గండం...

-మొదటిపేజీ తరువాయి

అగ్రనేతలు రాహుల్, కేసీ వేణుగోపాల్‌తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు లేఖ రాశారు కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు. అద్దూరి లక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం,మందుల సామేలు, కాలే యాదయ్య లాంటి శాసనసభ్యులు..క్యాబినెట్‌లో మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.కాంగ్రెస్‌లో మాల సామాజిక వర్గానికి పదవులు ఎక్కువగా ఇచ్చారనే చర్చ ఉన్ననేపథ్యంలో వారికి ఇంకా ఎన్ని పదవులు ఇస్తారని మాదిగ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆ వర్గానికి ఓ మంత్రి పదవి స్పీకర్ పోస్ట్ ఇచ్చారని..ఎస్సీ కోటాలో మూడు లోక్‌సభ సీట్లు ఉంటే రెండు మాలలకే ఇచ్చారని అభ్యంతరం తెలుపుతున్నారు.అంతేకాదు.. లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీల్లోనూ మాల వర్గానికే అవకాశం ఇచ్చారని ..ఈసారి తమకు కచ్చితంగా క్యాబినెట్‌లో చోటు కల్పించాలని కోరుతున్నారట.అయితే చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తారన్న ప్రచారం జరుగుతుండటంతోనే మాదిగ ఎమ్మెల్యేలు అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ఒకే కుటుంబంలో రెండు ఎమ్మెల్యే పదవులు, ఒక ఎంపీ పదవి ఇవ్వడమే కాక మళ్లీ మంత్రి పదవి ఇస్తే ప్రజలకు, పార్టీ క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్తాయని అంటున్నారట మాదిగ వర్గం ఎమ్మెల్యేలు.అయితే మొన్నటి వరకు మాల, మాదిగల మధ్య వర్గీకరణ గొడవ నడిచింది. ఈ నేపథ్యంలో మాదిగలు లక్ష డప్పులతో నిరసన తెలిపేందుకు ప్లాన్ చేశారు. అంతలోపే మాలల సభలు నిర్వహించారు వివేక్. ఆయనలా సభలు పెట్టడం..మాదిగ వర్గం ప్రజా ప్రతినిధులకు నచ్చలేదు. అదే



టైమ్‌లో కాంగ్రెస్ పార్టీలో మాల వర్సెస్ మాదిగా పంచాయితీ పీక్ లెవల్‌కు చేరింది.ఒకానొక టైమ్‌లో వివేక్ టార్గెట్‌గా పలువురు మాదిగ వర్గానికి చెందిన నేతలు విమర్శల దాడి చేశారు. ఆ తర్వాత తెలంగాణ సర్కార్ ఎస్సీ వర్గీకరణకు ఓకే చెప్పడంతో వివాదం ముగిసిందనుకున్నారు. ఇంతలోనే మంత్రివర్గ విస్తరణ జరగబోతోందన్న ప్రచారంతో పాటు..ఎమ్మెల్యే వివేక్ పేరు మంత్రి పదవి రేసులో తెరమీదకు రావడంతో మాదిగ వర్గం ఎమ్మెల్యేలు గళమెత్తడం చర్చనీయాంశంగా మారింది.ఇక మాల, మాదిగ పంచాయితీ ఇలా ఉంటే..మైనార్టీ కోటా కింద మంత్రివర్గంలో ఓ బెర్త్ కల్పించాలని భావిస్తున్నారట. ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్‌కు అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారట.అయితే అమీర్ అలీ ఖాన్‌కు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్‌తో సఖ్యత లేదని..అమీర్‌కు మంత్రి పదవి ఇస్తామంటే అసద్ అభ్యంతరం తెలుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఎంఐఎంతో గ్యాప్ పెంచుకోవడం ఎందుకని..మైనార్టీ కోటాలో క్యాబినెట్‌లోకి ఇప్పుడు ఎవరినీ తీసుకోవద్దని భావిస్తున్నారట సీఎం రేవంత్.మైనార్టీ కోటాలో అజారుద్దీన్‌తో పాటు నాంపల్లి నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు వినిపిస్తున్నా..ఫిరోజ్‌ఖాన్ అంటే కూడా అసద్‌కు పొసగదు. ఇక అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలంటే ఆయనను ఎమ్మెల్సీ చేయాల్సి ఉంటుంది. ఇదంతా అయ్యే పని కాదని..ప్రస్తుతానికి మైనార్టీ కోటా మ్యాటర్ పక్కాకు పెట్టాలని అనుకుంటున్నారట.

దాంతో మైనార్టీ వర్గం నేతల నుంచి అసంతృప్తి, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది.ఆల్మోస్ట్ కంప్లీట్ అయిపోయిందనుకున్న క్యాబినెట్ విస్తరణ.. ఈ రెండు వర్గాల అభ్యంతరాలతో మళ్లీ మొదటికి వస్తుందా అనే చర్చ జరుగుతోంది. మైనార్టీ కోటాలో ఎవరినీ తీసుకోకపోయినా..లేక వివేక్‌కు లాస్ట్ మినిట్‌లో మినిస్ట్రీ మిస్ అయినా..అసంతృప్తి తప్పదని అంచనా వేస్తున్నారట. క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ క్లైమాక్స్‌కు చేరిన వేళ వస్తున్న అభ్యంతరాలను..కాంగ్రెస్ పెద్దలు, అధిష్టానం ఎలా సెట్ చేస్తారో చూడాలి మరి.

# రామాయంపేట్ లో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష భద్రాచల రామయ్య కళ్యానానికి తలంబ్రాలు అందజేత

**– రామకోటి రామరాజు నిశ్వార్థ రామభక్తికి ఘన సన్మానం**

**– మా తలంబ్రాలు భద్రాచలం వెళ్లడం అదృష్టమన్నా భక్తులు**



రాయపోల్ మార్చి 28 ప్రజా జ్యోతి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న గత 26సంవత్సరాల నిర్వీరామ ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ముచ్చటగా మూడో సారి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250కిలోల వడ్లను అందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గారు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం నాడు శిశుమందిర్ స్కూల్ లో కోటి తలంబ్రాల దీక్ష నిర్వహించారు. భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజు గారికి అక్కడే అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ రామకోటి రామరాజును ఘనంగా సన్మానించి మాట్లాడుతూ గత 2సంవత్సరాల నుండి రామాయంపేట్ నుండి భద్రాచల రామయ్య కల్యానానికి గోటి తలంబ్రాలను తీసుకెళ్తున్న రామకోటి రామరాజు నిస్వార్థ రామభక్తి అమోఘం అన్నారు. లక్షల మంది భక్తులను భాగస్వామ్యం చేయడం కృషి, పట్టుదల అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశక్తి అధ్యక్షురాలు అనంతలక్ష్మి, రవేందర్, చంద్రకళ, వనజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చేయ్యండి.

**– సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్**




కుత్బుల్లాపూర్ మార్చ్ 28 (ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ మరియు గాజులరామారం సర్కిల్లో అనుమతులు లేకుండా ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములలో అనేక నిర్మాణాలు వెలుస్తు న్నాయని, వీటివల్ల ప్రభుత్వం ఆదాయానికి గండిపడటమే కాకుండా రానున్న రానున్న రోజుల్లో అనేక సమస్యలు ఉత్పన్నమ వుతాయని కాబట్టి సర్కిల్లో అక్రమంగా నిర్మాణం అవుతున్నటువంటి ఇండ్లను అదేవిధంగా మున్సిపల్ పర్మిషన్ ప్రకారం రెండంతస్తులు కాకుండా ఒక్కొక్కరు నాలుగు, ఐదు అంతస్తులను నిర్మిస్తున్నారని, అంతే కాకుండా కొంతమంది రోడ్డుపైకి గల్లీల లోపలికి స్లాబులు వేసి అంబులెన్సులు, ఫైర్ కంట్రోల్ వాహనాలు లాంటివి రాలేని పరిస్థితి ఏర్పడ్డాయని, గత ప్రభుత్వ హాయంలో ఇటువంటి నిర్మాణాలు రాజకీయ లేక ప్రజాప్రతినిధుల అండ తో బాగా వెలిశాయని నేడు అదే కొనసాగు తుందని దానిని వెంటనే అరికట్టాలని నేడు సిపిఐ నాయకత్వం గాజుల రామారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి, కుత్బుల్లాపూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ నరసింహ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ప్రతినిత్యం ఏదో ఒక విధంగా మున్సిపల్ సిబ్బంది అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూనే ఉంటారని అటువంటి సమయంలో వారి దృష్టికి వచ్చినటువంటి అక్రమ నిర్మాణాలను తెలుసుకొని ఎవరు ఫిర్యాదు చేసినా చేయకపోయినా వెంటనే ఆ నిర్మాణదారునికి నోటీసులు పంపి ంచి తగు చర్యలు తీసుకోవాలని ఒకవేళ అలాంటి చర్యలు తీసుకోకపోతే ఆ నిర్మాణదారులతో మున్సిపల్ అధికారులు అయ్యారని సిపిఐ భావిస్తే మాత్రం దానిపైన మున్సిపల్ సోనల్ కమిషనర్ అధికారుల పైనే ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కొంతమంది కిందిస్థాయి మున్సిపల్ సిబ్బంది నిర్మానుదారులతోటి ఫిర్యాదు చేసిన వారి సమాచా రాన్ని ఇచ్చి వారితో మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పడం వల్ల కొంతమంది దళారులు అదేపనిగా నిర్మాణాల పైన ఫిర్యాదు చేసి ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేసి అందులో కొంత మొత్తం ఆ సిబ్బంది కూడా ఇస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కావున మున్సిపల్ సిబ్బందికి అందరికీ సరైన ఆదేశాలు జారీ చేసి అటువంటి అక్రమాలకు పాల్పడకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, గుట్ట శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, ప్రభాకర్, జంబు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీస్ అభ్యర్థులకు 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఉచిత శిక్షణ తరగతులు - మెడ్చల్ MLA చామకూర మల్లా రెడ్డి ప్రశంస.



హైదరాబాద్ (ప్రజా జ్యోతి) :

మల్లా రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ మరియు మెడ్చల్ MLA చామకూర మల్లా రెడ్డి.. హైదరాబాద్ లోని 21 సంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ మరియు ఇతర విభాగాల విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ కోసం నిర్వహిస్తున్న ఉచిత మాస్టర్ క్లాస్ ఒరియంటేషన్ సెషన్ల ను అభినందించారు. శుక్రవారం, 21 సెంచరీ అకాడమీ ఛైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ గారు మరియు డైరెక్టర్ డా. భవాని శంకర్ గారు మల్లా రెడ్డి యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆయనను కలసి ఈ కార్యక్రమం గురించి వివరించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR)లో భాగంగా ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలియ జేశారు. సందర్భంలో మల్లా రెడ్డి గారు విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు మరింత ప్రోత్సాహం కల్పించేందుకు జూన్‌లో భారీ స్థాయిలో సెమినార్ నిర్వహిం చనున్నట్లు ప్రకటించారు. కేవలం సాఫ్ట్‌వేర్ మరియు MNC ఉద్యోగాలకే పరిమితం కాకుండా,IASమరియు IPS స్థాయిలో ఎదగాలని విద్యార్థులు లక్ష్యంగా పెట్టుకోవాలి అని అన్నారు. ఈ సమావేశంలో మల్లా రెడ్డి ఇన్స్టిట్యూషన్స్ ఆపరేషన్స్ డైరెక్టర్ శ్రీ ప్రవీణ్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న విశేష కృషికి మల్లా రెడ్డి గారు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యా రంగానికి అందిస్తున్న మద్దతుకు గుర్తుగా, శ్రీ పి. కృష్ణ ప్రదీప్ గారు MLA చామకూర మల్లా రెడ్డిని సత్కరించారు.

# సూరారం వైష్ణవి నగర్‌లో లక్ష్మీ గణపతి ఆలయ పూజ, అన్నదానంలో భక్తుల సమూహం



కుత్బుల్లాపూర్ మార్చ్ 28(ప్రజా జ్యోతి)

సూరారం 129 డివిజన్ పరిధిలోని వైష్ణవి నగర్ లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నూతనంగా నిర్మించిన లక్ష్మీ గణపతి ఆలయా మండల పూజ మరియు అన్నదాన కార్యక్రమాన్ని పురస్కరించుకొని బి. ర్.స్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి, నాగభూషణం, చంద్రశేఖర్ రెడ్డి, అప్పరావు తాటి రవి కుమార్ , కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీర్లపల్లి గ్రామ శివారులో మూడు ఎకరాల భూకబ్జా

**– భూ కబ్జాపై తహసిల్దారుకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**



నందిగామ, మార్చ్ 28(ప్రజాజ్యోతి):

నందిగామ మండలం వీర్లపల్లి, అప్పాడ్డిగూడ గ్రామ శివారులో గల 152,153 సర్వే నెంబర్లలో గల మూడు ఎకరాల లావాణి పట్టా భూమిని ప్రభుత్వం గతంలో పేదలకు కేటాయించింది. ఇట్టి భూమికి ఆనుకుని ఉన్న కావలి లక్ష్మమ్మ తమ భూమితో పాటు పేదలను భయభ్రాంతులకు గురిచేసి ప్రభుత్వం కేటాయించిన మూడు ఎకరాల భూమిని కబ్జా చేసి అక్రమంగా వ్యవసాయం చేస్తున్నారని, ఇట్టి భూమిని కబ్జా చేసిన కావలి లక్ష్మమ్మ మరియు కుటుంబ సభ్యులపై తగిన చర్యలు తీసుకుని వారి నుండి భూమిని గతంలో కేటాయించిన నిరుపేదలకు ఇప్పించవలసిందిగా అలాగే ఇన్ని రోజులుగా కబ్జా లో ఉన్నందుకు కావలి లక్ష్మమ్మ, ఆమె కుటుంబ సభ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నందిగామ ఎమ్మార్వోకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

# హంగామా ఓటీటీలో ఆకట్టుకునే థ్రిల్లర్ సినిమా విడుదల

ముషీరాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి) :

భారత దేశంలోని ప్రముఖ డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్లాట్ ఫామ్‌లలో ఒకటైన హంగామా ఓటీటీ, దాని తాజా తెలుగు ఒరిజినల్ సిరీస్, ఎవరు ఎప్పుడూ ఎక్కడ(హిందీ: కబ్ క్యూం ఔర్ కహాన్)తో ప్రేక్షకులను ఆకట్టు కోవడానికి సిద్ధంగా ఉందని హంగామా డిజిటల్ మీడియా సీఈఓ సిద్ధార్థ రాయ్ శు క్రవారం నగరంలో విడుదలన చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది మోసం, రహస్యాలు, కుట్రల ద్వారా ప్రేక్షకులను తీవ్రమైన ప్రయాణంలో తీసుకెళ్లే ఒక ఉత్కంఠ భరితమైన క్రైమ్-థ్రిల్లర్ అన్నారు. పీఎస్ రావు దర్శకత్వం వహించి, కే 3 సినీ క్రియేషన్ బ్యానర్ పై పి.శ్రీనివాసప్ప నిర్మించిన ఈ భారీ అంచనా లున్న సిరీస్ గురువారం నుంచి హంగామా ఓటీటీలో ప్రత్యేకంగా ప్రీమియర్ అవుతుందన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

**- చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్**



చేవెళ్ల మార్చి 28 (ప్రజా జ్యోతి)

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రించొచ్చని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ పేర్కొన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని సింగప్ప గూడ గ్రామంలో సీసీ కెమెరాలను సింగప్పగూడ మాజీ సర్పంచ్ రహీమా బేగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శుక్రవారం సింగప్ప గూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిసి కెమెరాలను చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసు లతో సమానమని, సీసీ కెమెరాలు వల్ల భద్రత ప్రమాణాలు మెరుగు పడతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వ కూడదని, 18 సంవత్సరాల నిండిన ప్రతిఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా తీసుకోవాలన్నారు. వాహనాల యజమానులు తప్ప కుండా ఇన్సురెన్స్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, సీనియర్ నాయకులు అలీ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్శెట్టిపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**-ఎంపీ కెవిఆర్ సహకారంతో అభివృద్ధి పనులు**

**-బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బొప్పి శ్రీహరి**



తాండూర్ మార్చి 28 ప్రజా జ్యోతి:-

తాండూర్ మండలం వీర్శెట్టిపల్లి గ్రామంలో చేవేళ్ళ పార్లమెంటు సభ్యుడు (ఎంపీ) కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని బిజెపి ఓబిసి మోర్చా వికారా బాద్ జిల్లా అధ్యక్షుడు బొప్పి శ్రీహరి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (యంజిఎన్ఆర్ఇజిఎస్) నిధులతో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుంద న్నారు. యంపి ల్యాండ్స్, తదితర కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు . గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, స్మశాన వాటికి వరకు రూ 12లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీడె నాగప్ప, ఎర్ర శ్రీనివాస్, పరశు రాం, శంకర్, శ్రీనివాస్, శేఖర్, చీమల హరీష్, నర్సింహ్మా, జర్నప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న పిఎసి చైర్మన్ గాంధీ, గణేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి):

పవిత్ర రంజాన్ మాసం పర్వదినంను పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో సీనియర్ నాయకులు సల్లావుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్టువ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాం క్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదే విధంగా తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని పిఎసి చైర్మన్ గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసంతో మంచి తనం, సంస్కారం అలవడుతుందని ,మతసామర స్యానికి ప్రతీక,అందరూ కల్సి ఉండాలని, అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణ కటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనల తో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సల్లావుద్దీన్, ఇమ్రాన్ కార్య కర్తలు, ముస్లిం సోదరులు, మహిళ సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు ఇక్కడ పెంచడం కాదు దమ్ముంటే పాతబస్తీలో వసూలు చేయండి

**- బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ రెండు పార్టీలు ఓవైసీ బ్రదర్స్ మెప్పు కోసం పని చేసే పార్టీలే**

**- రాణి రుద్రమ రెడ్డి, శ్రీరాములు అందెల**




ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

రెండో రోజు కొనసాగిన బిజెపి నేతల రిలే నిరాహార దీక్షలు మద్దతు తెలిపిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి చారి మరియు ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పనుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కొనసాగించారు వారికి మద్దతుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు శ్రీమతి రాణి రుద్రమ రెడ్డి మరియు గంగాపురం వెంకట్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్‌లి గారితో కలిసి హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాణీ రుద్రమ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలో ఓవైసీ బ్రదర్స్ మెప్పుకోసం పనిచేసే పార్టీలే తప్ప పేద ప్రజల అవసరాలు పట్టించుకునే పార్టీలు కావని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిందని ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదే పాలన కొనసాగి స్తున్నారని, అప్పుల మీద అప్పులు చేస్తూ దాని భారాన్ని పేద ప్రజలపై పన్నుల రూపాన వసూలు చేసి పీడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పేద ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యతను మరిచారని అన్నారు. పెంచిన ఇంటి పన్నులను తగ్గించేంత వరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని పేదల పక్షాన పోరాడే భారతీయ జనతా పార్టీ ఎక్కడ వెనుకడుగు వేయదని తెలిపారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చి పేద ప్రజల పన్నుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, బీజేవైఎం నాయకులు మరియు పలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం దరఖాస్తులకు ఆహ్వానం

**- మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్**



వికారాబాద్ ప్రతినిధి, మార్చ్ 28(ప్రజా జ్యోతి):

ప్రధానమంత్రి ఇంటర్నేషనల్ పథకం( పి ఎం ఐ ఎస్) పథకానికి ఈనెల మార్చి 31 లోపు దరఖాస్తులు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తు దారులను షార్ట్‌లిస్ట్ చేయడానికి బ్యాకెండ్ బాట్ ఉపయోగి ంచబడుతుందని పాల్గొనే కంపెనీలు వారి అవసరాలు మరియు వ్యక్తి పనితీరు ఆధారంగా వ్యక్తులను అంచనా వేసి ఎంపిక చేస్తాయన్నారు. ఈ వ్యూహం యొక్క లక్ష్యం నిష్పాక్షికమైన మరియు బహిరంగ ఎంపిక విధానాన్ని అందించడం. ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం ద్వారా యువత నిరుద్యోగాన్ని పరిష్కరించడం నెలకు రూ.5,000 (కంపెనీ నుండి రూ.500 ప్రభుత్వం నుండి రూ.4,500) కాల వ్యవధి 12 నెలలు. హైయ్యర్ సెకండరీ (12వ తరగతి), ITI సర్టిఫికేట్, పాలిటెక్నిక్ డిప్లొమా, లేదా బ్యాచిలర్ డిగ్రీ (బి ఏ, బి ఎస్ సి, బీకాం, బీసీఏ, బీ ఫార్మా కలిగి ఉండి వయసు 21-24 సంవత్సరాలు (దరఖాస్తు చివరి తేదీ నాటికి) అభ్యర్థులు అరువులు అన్నారు. వెబ్ సైట్: pminternship.mca.gov.in లోకి వెళ్లి అభ్యర్థులు నమోదు చేసు కోవాలని సూచించారు. యాదృచ్ఛిక ఖర్చులకు రూ.6,000 వన్-టైమ్ సహాయం, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన తోపాటు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద బీమా కవరేజీ ఉంటుందని ప్రకటనలో ప్రకృతి పేర్కొన్నారు.

# వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**– సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్యులు .గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

**రాయపోల్ మార్చి 28 ప్రజా జ్యోతి**



గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం శుక్రవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్యులు అని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆర్యవైశ్యులు మరిన్ని సేవలు చేస్తూ రాజకీయాల్లో రాణించాలని కోరుకుంటూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని అన్నారు, ఈ కార్యక్రమంలో పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, వహీద్, కాంగ్రెస్ నాయకులు సమీర్, నక్క రాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, నంగునూరి సత్యనారాయణ, గోలి సంతోష్, గంగిశెట్టి వెంకటేశం, నేతి శ్రీనివాస్ ,ఉప్పల మెట్టయ్య, అత్తెల్లి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్, ఉప్పల కృష్ణమూర్తి, ఎర్రం శ్రీనివాస్, గౌరీ శంకర్, సిద్ది నవీన్, ఉమేష్, కైలాస ప్రశాంత్, రాము, గంగాధర్, శ్రీహరి, గంగ రమేష్, శంకరయ్య, ఆర్యవైశ్య నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంను విజయవంతం చేయాలి

**– జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి**

**హుస్నాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి):**



ఏప్రిల్ 2వ తేదీ నుండి ప్రారంభించనున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా తో కరపత్రాలు పార్టీ కార్యక్రమాలు ఏఐసీసీ రూపొందించిందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగంలో మారుస్తామని తెలిపిన బిజెపి 250 సీట్లు రావడంతో వెనక్కి తగ్గిందని లేదంటే రాజ్యాంగాన్ని మార్చేవారన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమం కోసం పోరాడుతోందని చరిత్రలో అనేక నిర్ణయాలు తీసుకుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వతంత్రం కోసం కొట్లడిందన్నారు. స్వతంత్ర ఉద్యమంలో పోరాటం చేసే అవకాశం అందరికి దొరకలేదని రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంధాల చైర్మన్ కేడం లింగమూర్తి, చిత్తారి రవీందర్ తాజా మాజీ కౌన్సిలర్స్ చిత్తారి పద్మ, వల్లపు రాజు, పున్న లావణ్య సది, కోమటి స్వర్ణలత సత్య నారాయణ, భూక్య సరోజన, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బిక్య నాయక్, పట్టణ 20 వార్డులు ఇన్చార్జిలు బూరుగు కృష్ణస్వామి, పిల్లి తిరుపతి, కేశవేణి రమేష్, బోనగిరి రజిత, మైదంశెట్టి వీరన్న, పెరమండ్ల నర్సాగౌడ్, నాయిని రజిత, కమలమ్మ, రవీందర్, కాంగ్రెస్ కార్యకర్తలు నగేష్, శ్రీకాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# షబ్ ఎ ఖదర్ లైలతుల్ ఖదర్ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులు

**జహీరాబాద్, మార్చ్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )**



ఝరాసంగం ఆలంగిరి జామియా మసీదులో మత గురువు మొహమ్మద్ ఫిర్దోస్ మాట్లాడుతూ షబ్–ఎ–ఖదర్ యొక్క ప్రాముఖ్యత ముస్లింలు రాత్రిపూట ఆచరించే ఆచారాలు వాటిని పాటించడంలో ఈ రంజాన్ నెలలో చాలామంది రాత్రంతా ప్రార్థనలు చేస్తూ, ఖురాన్ పఠిస్తూ గడుపుతు 30 రోజులు ఆచరించే కురాన్ ను వింటూ కొందరు పేదలకు ఆహారం ఇవ్వడం మరియు పేదలకు సహాయం చేయడం వంటి దాతృత్వాలు కూడా చేస్తారు. లైలతుల్ ఖదర్ అత్యంత శుభప్రదమైన రాత్రులలో ఒకటి మరియు ఇస్లాంలో పవిత్రత పరంగా దీనికి సమానమైన రాత్రి బహుశా మరొకటి లేదు. ఈ రాత్రి సాధారణంగా రంజాన్ చివరి పది రోజులలో ఉంటుందాని ఆ రోజుల్లో ఇది ఆత్రమం లోని బేసి రాత్రు లలో ఉంటుంది. పంక్తులు వివిధ ఆయత్‌లు మరియు హదీసుల వెలుగులో రాత్రి యొక్క కొన్ని ప్రధాన ధర్మాలను అందిస్తా యని.ఖురాన్ లో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అన్నారు ఈ ఖురాన్ ఆయత్ నుండి, లైలతుల్ ఖద్ర్ తో ముడిపడి ఉన్న అతి పెద్ద ధర్మం ఏమిటంటే, ఈ రాత్రిలోనే అల్లాహ్ మానవాళికి ఖురాన్ ప్రసాదించాడు, ఇది బహుశా అల్లాహ్ మానవాళికి పంపిన అతిపెద్ద బహుమతి కావచ్చు. కాబట్టి, ఏ కారణం చేతనైనా ఒక ముస్లిం రాత్రిని జరుపు కోవాలనుకుంటే, అతి పెద్దది బహుశా అల్లాహ్ తన అతిపెద్ద బహు మతిని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం పై ఈ రాత్రినే పంపాడనే వాస్తవం, కాబట్టి దీనిని ఈ బహుమతి కోసమే, అయితే, అంతిమ ఎంపిక ఏమిటంటే, ఈ అత్యంత శుభకరమైన రాత్రి నుండే పవిత్ర ఖురాన్ చదవడం అర్థం చేసుకోవడం నేర్చుకోవడం ప్రారంభిం చడం విశ్వాసం సంప్రదాయానికి చాలా సంబంధించినదిబీ అత్యంత ముఖ్యమైన దీవించబడిన రాత్రులలో ఒకటి. ఖురాన్ విశ్వాసాల ప్రకారం, ఖద్ర్ రాత్రి ప్రత్యేకమైనది అల్లాహ్ క్షమాపణ కోరేవారికి ఆయన మార్గదర్శకత్వాన్ని అర్థించేవారికి ఆయన నుండి ఆశీర్వాదా లు లభిస్తాయని వాగ్దానం చేయబడింది. అని అన్నారు. మన భారతదేశ సుఖ సంతోషాల గురించి ప్రత్యేక ప్రార్థనలు చేసి కుల మత విభేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి సుఖ సంతోషాలతో ఉండాలని దేవునితో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సదర్ గ్రామ ముస్లింల పెద్దలు అందరూ కలిసిమెలిసి పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం

**– 50 వేల లోపు రుణాలకు నూరు శాతం రాయితీ**

**బషీరాబాద్ మార్చి 28 ప్రజా జ్యోతి**



రాజీవ్ యువ వికాసం పథకం 50వేల లోపు రుణాలు తీసుకున్న వారికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం రాయితీ ఇవ్వడం జరుగు తుందని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప అన్నారు. ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ తెలంగాణలో నిరు ద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్త పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మొత్తం ఈ పథకం ఆరు వేలకోట్లతో ప్రభుత్వం అమలు చేస్తుంది, ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధి పొందుతారని అన్నారు. ఈ పథకం ద్వారా 60 నుండి 80 శాతం వరకు సబ్సిడీ మొత్తం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హులైన యువకులకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం చేయ నున్నది ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# వచ్చేనెల నుండి రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ

**–తాండూర్ తాహశీల్దార్ తార సింగ్**



**తాండూర్ మార్చి 28 ప్రజాజ్యోతి:–**

ప్రభుత్వం ద్వారా రేషన్ కార్డుదారులకు వచ్చే నెల నుండి సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తాండూరు తహశీల్దార్ తార సింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న లబ్దిదారులకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన వారికి కూడ సన్నబియ్యం సరఫరా ఉంటుందని చెప్పారు.

## నావంద్గి సహకార సంఘం సర్వసభ సమావేశంలో పాల్గొన్న చైర్మన్ వెంకట్ రాంరెడ్డి వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

**బషీరాబాద్ మార్చి 28 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజు నావంద్గి సహకార సంఘం సర్వసభ సమావేశం చైర్మన్ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ రైతులు సకాలంలో తీసుకున్న దీర్ఘకాలిక రుణాలను చెల్లించి మళ్లీ కొత్త రుణాలు తీసు కోవాలని అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో గోదాం నిర్మాణం. మరియు పెట్రోల్ బంకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కావున రైతులకు ఇబ్బంది లేకుండా వికారాబాద్ జిల్లాలోని మన సొసైటీ ద్వారా అధిక మొత్తంలో యూరియా మరియు డిఏపి రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది. కొంతమంది రైతులకు రుణమాఫీ కానటువంటి వారికి మళ్లీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి అందరికీ మాఫ్ అయ్యే విధంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్. పి ఎస్ ఎస్ డైరెక్టర్లు. రంగారెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. గోపాల్ రెడ్డి. హనుమంత్ రెడ్డి. నవీన్ రెడ్డి. అశోక్ గౌతం.పాపమ్మ. సహకార సంఘం సిబ్బంది సీవో బంధ్యప్ప,రాజశేఖర్, వెంకటయ్య, ఫరూక్ ,నరేష్ ,తుకారం, తదితరులు పాల్గొన్నారు.

## తరిగోపులలో వైద్య శిబిరం



**ధారూర్ మర్చి 28(ప్రజా జ్యోతి)**

క్షయ వ్యాధి నమూనా సేకరణ కోసం వైద్య శిబిరాన్ని శుక్రవారం నాడు నిర్వహించారు. మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగసముందర్ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి 150 మందికి పరీక్షలు నిర్వహించి నమూనా సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉమా, ల్యాబ్ టెక్నీషియన్ ప్రీతం, ఏఎన్ఎం లలిత, టీబి సిబ్బంది అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో హుస్నాబాద్ అక్కన్నపేట మండల పరిషత్ కార్యాలయ నిర్మాణానికి 1.5 కోట్లు మంజూరు

**– హర్షం వ్యక్తం చేసిన హుస్నాబాద్ ప్రజలు**



**హుస్నాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ నియోజక వర్గంలోనీ అక్కన్న పేట్ మండల పరిషత్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి 1.5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ గ్రామ అభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో అక్కన్నపేట నూతన మండల పరిషత్ కార్యాలయం మంజూరు కావడం పట్ల హుస్నాబాద్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2 రోజుల క్రితం శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి హుస్నాబాద్ కు రావడం, తాజాగా అక్కన్నపేట మండల పరిషత్ కార్యాలయానికి నూతన భవనాన్ని నిధులు మంజూరు కావడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేత

**జహీరాబాద్, మార్చ్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )**



ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు డా సిద్దం. ఉజ్వల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. శుక్రవారం జహీరాబాద్ మండలం వివిధ గ్రామాలకు చెందిన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.సిద్దం. ఉజ్వల్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గిరిధర్ రెడ్డి గెస్ట్ హౌస్ లో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వాక్ బిల్లును వ్యతిరేకిస్తున్న ముస్లింలు

**జహీరాబాద్, మార్చ్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )**



కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తులకు సంబంధించిన బిల్లు రద్దు చేయాలని కోరుతూ ముస్లిం కమ్యూనిటీ వారు శుక్రవారం నమాజ్ తరువాత నల్లబ్యాడ్జీలు కట్టు కొని నిరసన తెలిపారు. వక్ఫ్ (సవరణ) బిల్లును వ్యతిరేకించడానికి శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గ ఆయా మండలాలలో వివిధ ముస్లిం సంస్థలు ఏకమయ్యాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన ఈ బిల్లు, వక్ఫ్ బోర్డు పనులను క్రమబద్ధీకరించడం మరియు వక్ఫ్ ఆస్తుల నిర్వహణను మెరుగు పరచడం లక్ష్యంగా 1995 వక్ఫ్ చట్టాన్ని సవరించడానికి ప్రయత్ని స్తుందాని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్, ప్రతిపాదిత సవరణ తమ విశ్వాసం పై ప్రత్యక్ష దాడి అని వారు పేర్కొన్నారు. మరియు దానిని ఆమోదించవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే రోజుల్లో మేము మరింత శక్తితో ముందుకు వచ్చి ప్రభుత్వానికి ఈ బిల్లును అనుమతించబోమని సందేశం వ్యక్తం చేశారు. ఇది ముస్లింల ఆస్తి ఎందుకంటే ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ను ముస్లింల పెద్దలు తన వాటాలో ఉన్న భూమి దానమిచ్చిన ఆస్తి ఇది అన్నారు. ఇది ప్రభుత్వ ఆస్తులు కాదన్నారు. బిల్లును ఆమోదిస్తే ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆధ్వర్యంలో దేశ మంతా ధర్నాలు నిరాసనాలు జరుగు తాయన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వార్షిక మహాజన సభ...

**– సభకి సభ్యులందరూ హాజరవుతూనే కొత్త కార్యక్రమాలు చేపట్టగలం.**

**– రుణమాఫీ కానీ రైతులకు తక్షణమే రుణమాఫీ చేయాలి..**

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 28.**




మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం అధ్యక్షులు అనంత రెడ్డి ఆధ్వర్యంలో మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి సిద్దయ్య అందించిన వివరాల మేరకు ఆదాయ వ్యాయాలను అర్ధవార్షిక జమ ఖర్చు నివేదికను సభాముఖంగా చదివి సంఘం సభ్యులకు వినిపించారు. తదనంతరం అధ్యక్షులు అనంతరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘంలో సమావేశం ఏర్పాటుచేసిన సభ్యులు మాత్రం అధిక సంఖ్యలో రావడంలేదని, సభ్యులు అందరూ హాజరైతేనే ఇంకేమైనా కొత్త కార్యక్రమాలు చేపట్టడానికి అణువుగా ఉంటుందని మహాజన సంఘ సభ్యులు తీర్మానించి ఆమోదించారు. రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనంత రెడ్డి, డైరెక్టర్ కరణం మురళి, సెక్రటరీ సిద్దయ్య, డైరెక్టర్లు నర్సింలు, రమేష్ చందర్, కిష్టా గౌడ్, హనుమంతరావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దుర్గమ్మ తల్లికి బోనాలు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**



పెద్ద శంకరంపేటలోని దుర్గమ్మ తల్లి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో ఆయా కాలనీలలోని మహిళలు శుక్రవారం అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలను సమర్పించారు. అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసిన అనంతరం మహిళలు బోనాలను అమ్మవారికి సమర్పించారు.. ఉదయం దుర్గమ్మ తల్లి ఆలయంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు.. సాయంత్రం ఆయా కాలనీల నుండి మహిళలు భాజా భజంత్రీలతో శివ సత్తుల నృత్యాలతో బోనాలు నెత్తిన పెట్టుకొని శ్రీ సరస్వతి శిశు మందిర్ ( దేవిడి) వద్దకు చేరుకోగా అక్కడి నుండి భాజా భజంత్రీలతో ఊరేగింపుగా దుర్గమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని మహిళలు తమ మొక్కలను బోనాలను అమ్మవారికి సమర్పించారు.. ఉదయం నుండి ఆలయంలో అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించడంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పేదలకు అండ మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యుడు నగేష్ షెట్కార్

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**



కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకోసం అనేక సంక్షేమ పథకాలను అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అని ఉమ్మడిమెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులునగేష్ షెట్కార్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్ద శంకరం పేట మండలం గొట్టిముక్కుల గ్రామానికి చెందిన ఇలిటం భూదేమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 46 వేల చెక్కును అందించారు. వెంట పిసిసి మెంబర్ కర్నె శ్రీనివాస్, పేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ జాంగిర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానుగౌడ్ తదితరులు ఉన్నారు.

# నెక్సాస్ టెక్నో స్కూల్ లో ఘనంగా వార్షికోత్సవం

**– విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలి కరస్పాండెంట్ నరేష్ చారి**

**నారాయణఖేడ్:**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని మరియు తల్లిదండ్రులను, చదువు చెప్పిన గురువులను గౌరవించాలని నెక్సస్ టెక్నో స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ చారి, కిషన్లు అన్నారు. గురువారం పట్టణంలోని నెక్సస్ టెక్నోస్కూల్ పాఠశాల ఆవరణలో రెండో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలి, తల్లిదండ్రులను మరియు గురువులను గౌరవించాలి అని సూచించారు. విద్య విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే అస్త్రమని, సరిగ్గా ఉపయోగించుకుంటే గొప్ప విజయాలు సాధించవచ్చని అన్నారు. నెక్సాస్ టెక్నో స్కూల్ విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తగిన మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన, నృత్యాలు, నాటికలు, సంగీత ప్రదర్శనలు, విశేషంగా అందర్నీ ఆకర్షించాయి. విద్యార్థి



కనబరిచిన ప్రతిభను, అతిథులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు. వివిధ క్రీడలలో, నృత్యాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**– బేస్మెంట్ పూర్తి అయిన ఇండ్లకు చెల్లింపులు**
**– హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్**

**మెదక్( ప్రజాజ్యోతి)**

జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఎండి విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పి.డి మాణిక్యం, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఈ. ఈ పి ఆర్ నరసింహులు, ఎల్ డి ఎం నరసింహమూర్తి, సంబంధిత ఎంపీడీవోలతో హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో అధికారుల నుంచి జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అన్ని వివరాలను పూర్తి స్థాయిలో అడిగి తెలుసుకొన్నారు. అనంతరం హౌసింగ్ ఎండి వి.పి గౌతమ్ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్నవారు కాబట్టి ఇందిరమ్మండ్ల లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ నుండి 500 స్క్వేర్ ఫీట్స్ వరకు ఇండ్లు నిర్మించుకోవచ్చు అని అదనంగా ఇంటి కొలతలతో తీసుకుని ఎక్కువ మొత్తంలో నిధులు ఉపయోగించి నిర్మించిన యెడల ఉపయోగముండదని దీనివల్ల అప్పులు బారిన పడే అవకాశం ఉందని ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించాలన్నారు గ్రామాలలో మేస్త్రీల ఇంటి నిర్మాణం, మెటీరియల్ తదితర విషయాల్లో సంబంధిత ఎంపీడీవోలు సలహాలు సూచనలు పాటించాలన్నారు. జిల్లాలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నెలకొల్పాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా మెదక్ జిల్లాకు మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని జనవరి 26 న ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని మెదక్ జిల్లాలో 1242 ఇండ్లు మంజూరు కాగా వివిధ దశలలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రక్రియ ఏమాత్రం పెండింగ్ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, తెలిపారు. వెల్దుర్తి మండలం ధర్మారం క్షేత్రస్థాయి సందర్శన చేయడం జరిగిందని ఇందిర ఇండ్ల నిర్మాణ పురోగతిలో కొన్ని




అంశాలను పరిశీలించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం నాలుగు విడతల గా చెల్లింపులు చేస్తుందని మొదటి విడతగా బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఉగాది పండుగ అనంతరం మొదటి విడత నిధులు మంజూరు చేస్తామన్నారు మీ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు పై లబ్ధిదారులను అవగాహన కల్పించాలని ఇండ్ల పురోగతి వేగం పుంజుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎవరైనా ఉన్నట్లయితే ఉన్నతాధికార దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ లోటుపాట్లను సవరించుకొని చర్యలు చేపట్టవచ్చని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ ఇంకా వివిధ దశలలో పెండింగ్ పనులు ఎన్ని ఉన్నాయనే పూర్తి వివరాలను ఆయా ఎంపీడీవోలను అడిగి తెలుసు కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందని, ఎంపీడీవోలతో సమావేశాలు నిర్వహించుకుని ఇందిర మ్మండ్ల నిర్మాణ ప్రక్రియ పురోగతి పై చర్యలు చేపడతామన్నారు. దారిద్య రేఖకు దిగువనున్న వారికి చేయూతని అందించే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి28**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం గ్రామానికి చెందిన మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా గ్రామ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుని ఇచ్చారు ముందుగా మజీద్ వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ పెద్దలు శ్రీనివాస్ గుప్తను శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ మైనారిటీ పెద్దలు రసూల్ మహమ్మద్ పాషా నాసర్ ఖాన్ మినాజ్ జాంగిర్ యాదుల్ మైనార్టీ సోదరులు, మక్బుల్, జక్కి, ఫయాజ్, దస్తగిరి, షకీల్, సాబీర్ , జాంగిర్, అక్బర్ ముఖేష్ ,వెంకటేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



# నేడు శని అమావాస్య వేడుకలు



**జహీరాబాద్, మార్చ్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ ఝరాసంగం మండల పరిధిలోని ఏడాకులపల్లి సప్తపురి శనిఘాట్ దేవాలయంలో శని అమావాస్య వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి స్వామి వారికి తైలాభిషేకం, శని మహా యజ్ఞం, మహా మంగళహారతి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆలయానికి చుట్టుపక్కల గ్రామస్తులు కాకుండా తెలంగాణ కర్ణాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

# పార్లమెంట్లో బీసీ కులగనన చేపట్టాలి

**– అసెంబ్లీలో జరిగిన 42 శాతం బిసి రిజర్వేషన్ పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించాలి**



**ప్రజా జ్యోతి రామయంపేట్ మార్చి 28**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ 42 శాతం రిజర్వేషన్ పై ఏకగ్రీవ తీర్మానం చేసిన సందర్భంగా పార్లమెంట్లో కూడా ఏకగ్రీవంగా భవిష్యత్తుగా తీర్మానం చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఏప్రిల్ రెండో తేదీన జరగనున్న బీసీ గర్జన ధర్నా నిరసన కార్యక్రమాలకు పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని రామాయంపేట పట్టణంలో బీసీ సంక్షేమ గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం పాల్గొని మాట్లాడుతూ తక్షణమే 42 శాతం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించిన బీసీ రిజర్వేషన్లు పార్లమెంట్లో ఏకగ్రీవంగా చాలని ఆయన అన్నారు అందుకే ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నిరసన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పోచమ్మ గణేష్ సున్కోజి దామోదర్ పామిడి సిద్ధరావు భూమ కిషన్ పచ్చంటి రాము అల్లరి వెంకటేష్ రెడ్డి మైననరేష్ పిట్ల శ్రీశైలం అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మంత్రివర్గంలో మాదికులకు పదవి ఇవ్వాలి

**– మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితం తెలంగాణ రాష్ట్రం**
**– జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు కర్రే రమేష్**



ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణలో పార్టీలోని మాదిగల నాయకులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఎమ్మెల్సీలకు మంత్రి పదవిలో స్థానం కల్పించాలని మెదక్ జిల్లా మాదిగల జేఏసీ అధ్యక్షులు కర్ర రమేష్ ఒక ప్రకటనలో కోరారు ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎంపీలుగా గెలిచిన మాదిగ నాయకులపై చిన్న చూపు జరుగుతున్నదని అన్నారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తప్పనిసరిగా మంత్రివర్గ విస్తరణలో మాదిగ నాయకులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు తెలంగాణ పోరాటంలో మాదిగ అమరవీరులు తమ ప్రాణాలను ఆస్తులను జీవిత సర్వస్యములను అర్పించారన్నారు ముఖ్యమంత్రి తప్పనిసరిగా చొరవ తీసుకొని మాదిగ నాయకులకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు

## అల్లాదుర్గం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పీజీ విట్టల్ రెడ్డి



**అల్లాదుర్గం మార్చి 28 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. అల్లాదుర్గం సివిల్ కోర్ట్ బార్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పీజీ విట్టల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.. అధ్యక్షులుగా పి జే విట్టల్ రెడ్డి. అసోసియేట్ అధ్యక్షులు గా లింగమయ్య, ఉపాధ్యక్షులుగా శివప్రసాద్, జనరల్ సెక్రెటరీ వెంకటకృష్ణ, కోశాధికారిగా ప్రభువులు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా వెంకటరామి రెడ్డి, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన పీజే విట్టల్ రెడ్డి మాట్లాడుతూ అల్లాదుర్గం కోర్టు అభివృద్ధికి, తనవంతు కృషి చేస్తానని ఆయా మండలాల ప్రజలకు కోర్టు సేవలు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తారని తెలిపారు. సందర్భంగా నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులందరికీ న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## పంచాయతీరాజ్ డీఈ గా ప్రభాకర్

**అల్లాదుర్గం మార్చి 28 (ప్రజాజ్యోతి)**



అల్లాదుర్గం పంచాయతీ రాజ్ డిఇగా ప్రభాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు విధులు నిర్వహిం చిన శివప్రసాద్ దీర్యకాలక సెలవు వెళ్లడంతో ఆయన స్థానంలో కామారెడ్డి జిల్లాలో విధులు నిర్వహి స్తున్న ప్రభాకర్ ను అల్లాదుర్గం పంచాయతీరాజ్ De గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందేలా చూస్తానని తెలిపారు.

## రామాయంపేటలో కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంత రావు ఇఫ్తార్ విందు

- ముస్లింలకు మైనంపల్లి రంజాన్ కానుక
- సహ పంకిలో ముస్లింలతో హనుమంతరావు భోజనం

**ప్రజా జ్యోతి రామయంపేట మార్చి 28**



రంజాన్ సందర్భంగా రామాయంపేట పట్టణం లోని ముస్లింలకు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాడు ఈ సందర్భంగా ఆయన మసీదులో ఏర్పా టు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లింలతో సహా పంక్తిలో కూర్చుని విందు ఆరగించాడు పండ్లు పాలు ఇతర పదార్థాలతో ఇఫ్తార్ విందును ఆడంబరంగా అద్భుతంగా అలరించారు ఈ కార్యక్రమం లో టిపిసిసి కార్యదర్శి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏసు గారి రమేష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు యుగంధర్ రావు అధికార ప్రతినిధి పల్లె రామచంద్రన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ నాగులు పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి అల్లాడి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బంజారా భాషను 8 వ షెడ్యూల్ లో చేర్చాలని శాసన సభలో తీర్మానం

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం

**హుస్నాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి):**

బంజారా భాష (గొర్‌బోలి)ను కేంద్ర ప్రభుత్వం గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని పేర్కొంటూ తెలంగాణా శాసన సభ లో తీర్మానం చేసినందుకు హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ లకు హుస్నాబాద్ కాంగ్రెస్ నేతలు, బంజారా మహిళలు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంజారాలను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ టెలిఫోన్ ద్వారా ప్రసంగించారు. బంజారా భాష ను 8 వ షెడ్యూల్ లో చేర్చాలని శాసన సభ లో తీర్మానం జరిగిందని మీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో మీకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత రావాలని ఆకాంక్షిస్తున్నాన న్నారు. బంజారాలు అధికంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని



అక్కన్నపేట మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ నూతన భవనానికి కోటి 50 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అనంతరం అక్కన్నపేట ప్రజలు మంత్రి పూర్ణం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## అంబరాన్నింటిన అల్ఫోర్స్ హై స్కూల్ "ఎంటైస్" వార్షికోత్సవ వేడుకలు

**హుస్నాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులకు ప్రోత్సాహం అందించడంతో పాటు రాణించిన వారికి ప్రోత్సాహకాలను అందించాలని, అన్ని రంగాలలో పోటీపడేందుకు వనరులను కల్పించి విజేతలుగా చేయాలని సిఐ కొంద్ర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ లోని హనుమాన్ నగర్‌లో పాఠశాల ప్రాంగణంలో వేడుకగా నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా చేయూతనివ్వడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ఈ పాఠశాలలో అమలు చేస్తున్న ఐఐటి, నీట్ ఫౌండేషన్ విధానం చాలా మార్గదర్శకమని వారు కొనియాడారు. విద్యార్థులు ఆన్ లైన్ అప్స్ కు అలవాటు కాకూడదని, అన్ లైన్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు చాలా ప్రమాదం ఉందని తల్లిదండ్రులకు సూచన చేశారు. విద్యార్థులు తప్పనిసరిగా మొబైల్ ఫోన్ల వాడకాన్ని గరిష్టంగా తగ్గించి చదువు పట్ల దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు అయినప్పటికీ వారి మీద కేసులు విశేష సంఖ్యలో నమోదవడం చాలా దురదృష్టకరమని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల




అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసి సమయాన్ని సద్వినియోగం చేసుకొని విజయాలను సాధించాలని కోరారు. నేడు భారతదేశంలో యువతకు చాలా అవకాశాలు ఉన్నాయని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకున్నట్లయితే వారి అభివృద్ధితో పాటు దేశ ఆర్థిక అభివృద్ధి సైతం పరుగులు వేస్తుందని చెప్పారు. విద్యను మించిన విద్యను మించిన వస్తువు లేదని లోకంలో విద్యా ద్వారా ప్రత్యేక గుర్తింపు సాధిస్తామని వారు గుర్తు చేశారు. చిన్నారుల చేసినటువంటి పలు నృత్యాలు, నాటికలు ఆలోచింపచేసాయి. వేడుకలలో భాగంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కన్మాన్ కాల్వ గ్రామంలో ఇఫ్తార్ విందు ముస్లిం సోదరుల అతి పవిత్ర మాసం రంజాన్ మాసం

- రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్
- ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మడుగు శేఖర్ ముదిరాజ్

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 28 :**




ముస్లిం సోదరుల సాంప్రదాయ పండుగలలో అతి ముఖ్యమైన అతి పెద్దదైన పండుగ రంజాన్ పండుగ రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ముస్లింలందరూ 30 రోజుల పాటు ఉపవాసాలు పాటిస్తారనీ మడుగు శేఖర్ ముదిరాజ్ అన్నారు. ఉపవాస దీక్షలో ఉన్నవారికి దీక్ష అనంతరము ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తే ఎంతో కొంత పుణ్యం కలుగుతుందని చాలామంది భావిస్తుంటారు.అలాగే మండల పరిధిలోని కన్మాన్ కాల్వ గ్రామంలో ముస్లిం సోదరులకు మడుగు శేఖర్ ముదిరాజ్ ఉపవాస దీక్ష అనంతరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని ఈరోజటి ఉపవాస దీక్షను ముస్లిం సోదరులతో పూర్తి కావించారు.ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ..ముస్లిం సోదరులు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో వారితోపాటు ఇఫ్తార్ విందులో పాల్గొనడం పుణ్య కార్యమేనని,ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం భగవత్ కార్యంలో ఒక చిన్న భాగమేనని,ముస్లిం సోదరులందరూ 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన అనంతరం రంజాన్ పండుగను శుభప్రదంగా చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి రేషన్ కార్డు నిబంధన తొలగించాలి

యాలాల్ మార్చి 28 ప్రజాజ్యోతి

రాజీవ్ యువ వికాస్ పథకానికి రేషన్ కార్డు నిబంధన తొలగించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రాజు యువ వికాస్ 11 లో రేషన్ కార్డు నిబంధనలు తొలగించి, తేదీని ఏప్రిల్ 30 వరకు పొడిగించాలని కోరుతూ మండల తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ. ఉగాది రంజాన్ సెలవు దినాల కారణంగా ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు ఆలస్యం అవుతున్నాయన్నారు. నూతన రేషన్ కార్డులను అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంతో చాలామంది యువతి యువకులు తమ తల్లిదండ్రుల కార్డు నుండి డిలీట్ అయి నూతన రేషన్ కార్డు కోసం అప్లై చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు పథకానికి దరఖాస్తు చేసుకునే విషయంలో రేషన్ కార్డు నిబంధనను ప్రభుత్వం కల్పించడంతో చాలామంది యువత దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులవుతున్నారన్నారు. ఏప్రిల్ చివరి తేదీ



నాటికి దరఖాస్తు గడువును పెంచినట్లయితే యువతకు దరఖాస్తు చేసుకోవడానికి సౌరభ్యంగా ఉంటుందన్నారు. రేషన్ కార్డు నిబంధనను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటే చాలామంది యువత ఈ పథకం ద్వారా లబ్ధి పొందడానికి ఆస్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల నర్సింలు, మెట్లీ కృష్ణ, కృష్ణయ్య గౌడ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ అందేలా కృషి చేస్తాం

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్
- ప్రతి ఒక్క జర్నలిస్టుకు యూనియన్ అండగా ఉంటుంది.
- జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించిన ఘనత వనపర్తి జిల్లాదే.
- జిల్లా కేంద్రంలో భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



వనపర్తి టౌన్, మార్చి 28 (ప్రజా జ్యోతి):

అర్హులైన జర్నలిస్టుల అందరికీ కచ్చితంగా అక్రిడిటేషన్ కార్డులు అందించేలా కృషి చేస్తామని టియుడబ్ల్యూజె (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మన్యం, అరుణ్ రాజ్, కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు గౌడ్ మాట్లాడుతూ జర్నలిజం వృత్తిలో ఉంటూ నిజమైన వార్త కథనాలను రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిధిగా ఉంటున్న వారందరికీ యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. అక్రిడిటేషన్ కార్డులను కొన్ని శక్తులు అంగట్లో సరుకుగా మార్చారని, జర్నలిజం పరువు ప్రతిష్టలను దిగజార్చుతున్న అలాంటి శక్తులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో వెలువడిన అక్రిడిటేషన్ జీవో అప్రాజస్వామికంగా ఉందని కొందరు కోర్టును ఆశ్రయించడం వల్ల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఆలస్యమవుతుందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సీనియర్ పాత్రికేయులతో కూడిన కమిటీ సమావేశమై కొత్త నియమ నిబంధనలు రూపొందించి ప్రభుత్వం ముందు ఉంచడం జరిగిందన్నారు. ఈ నిబంధనలకు అనుగుణంగా ఫీల్డ్ వర్క్ చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు తప్పకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు యూనియన్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫైనాన్స్ మినిస్టర్, అదేవిధంగా హెల్త్ మినిస్టర్ లను కలిసి జర్నలిస్టులకు హెల్త్ కార్డులు (జె హెచ్ ఎస్)మంజూరు చేయాలని కోరగా మంత్రులు సానుకూలంగా స్పందించిన విషయాన్ని మధు గౌడ్ గుర్తు చేశారు. అంతేకాకుండా జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించిన ఘనత కూడా వనపర్తి జిల్లాకే దక్కిందన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల కుటుంబాల కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం కావడమే కాకుండా ఇతర జిల్లాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఐజేయు యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, అలాగే వ్యతిరేకం కూడా కాదన్నారు. నిజాలను నిర్భయంగా వార్త కథనాలు రాయడం తప్పు కాదు కానీ, వార్తలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో మండలాల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, తాజాగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జర్నలిస్టులు హాజరు కావడం యూనియన్ పై ఉన్న నమ్మకాన్ని మరింత చాటి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటుచేసిన నిర్వాహకులు లక్ష్మణ్, మన్యం, అరుణ్ రాజ్, కుమార్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి మాధవరావు, సీనియర్ పాత్రి కేయులు మల్యాల బాలస్వామి, పోలిశెట్టి బాలకృష్ణ, ఉషన్న, పొర్జారెడ్డి, శ్రీనివాస రావు, కొంతం ప్రశాంత్, రాజు, భాస్కర్, దినేష్, విజయ్, యాదిరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శివ, అంజి, నరసింహా రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఐ ఎఫ్ టి యు కార్మిక సంఘం విలీన సభ లో రాష్ట్రస్థాయి నూతన కమిటీ ఎన్నిక,

-గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జమ్మిచేడు కార్తీక్ ఎన్నిక

గద్వాల (ప్రజా జ్యోతి) మార్చ్28:

నిజామాబాద్ జిల్లాలో ఐఎఫ్టియు విలీన సభలో నూతనంగా కమిటీని ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రగతి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడుగా దాసు, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ నూతన రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ బాబు, తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ ఐఎఫ్టియు అనుబంధం రాష్ట్ర మహాసభల సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా వాసుకి రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జమ్మిచేడు కార్తీక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి వరకు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పై నిరంతరం పోరాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు నేనున్నానని భరోసనిస్తూ తాలుక స్థాయి నుంచి రాష్ట్రస్థాయి ఎదిగిన జమ్మిచేడు కార్తీక్ ని,జోగులాంబ గద్వాల జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.




# ప్రాణాలు తీసిన డైవ్



పరిగి, మార్చి 28 (ప్రజాజ్యోతి):

స్నేహితునితో కలిసి సరదాగా ఈతకు వెళ్లిన యువకుడు నీళ్లలో దూకడంతో చెరువు లోని రాయి తలకు తగలడంతో ప్రాణలు కోల్పోయాడు. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం, మోమిన్ కలన్ గ్రామానికి చెందిన మహ్మద్ ఫయాజ్(24) తన స్నేహితుడు అమ్మనోళ్ళ రాజేందర్ రెడ్డి తో కలిసి గురువారం పని మీద పరిగి వచ్చారు. పని ముగించుకొని తమ గ్రామం వెళ్లేముందు లక్నాపూర్ ప్రాజెక్టుకు స్నానము చేసుకోవడానికి వెళ్లారు. సాయంత్రం 5గంటల సమయంలో ఫయాజ్ చెరువులోని సిమెంట్ మెట్ల పైనుండి నీటిలో డైవ్ చేస్తూ దూకాడని, కాని చాల సేపు వరకు పైకి రాలేదని రాజేందర్ రెడ్డి వాళ్ల అన్న ఫోన్ ద్వారా ఫయాజ్ తండ్రి గౌసోద్దీన్ కు మా తమ్ముడు రాజేందర్ రెడ్డి నాకు ఫోన్ లో చెప్పాడని తెలిపాడు. వెంబడే లక్నాపూర్ కు చేరుకొని చూడగా మెట్ల మీద ఫయాజ్ బట్టలు చెప్పులు వున్నాయని, చీకటి కావడంతో మరుసటి రోజూ శుక్రవారం గ్రామస్థుల సహాయంతో ఫయాజ్ ను నీటిలో గాలించగా ఫయాజ్ మృతదేహం తలకు తీవ్ర గాయాలతో లభించింది. మృతుడు ఫయాజ్ తండ్రి తన కోడుకు ఈత కోరకు చేరువులో దూకడంతో ప్రమాదవశాత్తు చెరువులోని రాళ్లు తలకు తాకడంతో రక్త గాయాలు అయ్యి నీటిలో మునిగి చనిపోయాడని, తన కొడుకు మరణం పై ఎటువంటి అనుమానం లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు శాంతియుతంగా నిరసనజి



పరిగి, మార్చి 28 (ప్రజాజ్యోతి):

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు'ను వ్యతిరేకిస్తూ వికారాబాద్ జిల్లా పరిగి పట్టణము లోని ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం చివరి శుక్రవారం "జుమ తుల్ విదా" నమాజ్ అనంతరం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మీర్ మెహెమూద్ అలీ మాట్లాడుతూ అసమ్మతిని వ్యక్తీకరించడానికి మాకు చెందిన దానిని డిమాండ్ చేయడానికి రాజ్యాంగ హక్కును మేము ఉపయోగించుకుని న్యాయం, సమానత్వం తోపాటు మన హక్కుల రక్షణ కోసం మన గొంతులను లేవనెత్తి కొనసాగిద్దాం అని పిలుపు నిచ్చారు. మోదీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా పార్లమెంట్లో ఒక్కో బిల్లును ప్రవేశపెడుతోందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో ఉన్న వక్ఫ్ బోర్డు భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి వక్ఫ్ బోర్డు బిల్లుకు సవరణలు చేపట్టిందని దుయ్యబట్టారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న

**– బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విట్టల్ రెడ్డి కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ**




బషీరాబాద్ మార్చి 28 ప్రజా జ్యోతి

తాండూర్ మండలం ఐనెల్లి గ్రామం హరిజన్ జర్నప్ప యాదమ్మ కుమారుడు నిహాన్ మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ నిహాన్ ను కేక్ కట్ చేపించి తినిపించి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, రామలింగారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మానం హాజరైన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు



గద్వాల (ప్రజాజ్యోతి) మార్చ్ 28:

గద్వాల నియోజకవర్గం గద్వాల కేంద్రంలో బీరెల్లి చౌరస్తా నందు ఎస్విఎస్ ఫంక్షన్ హాల్ లో జోగులాంబ గద్వాల జిల్లా సిహెచ్.ఓ.డి వై డీఎంహెచ్ ఓ ఆఫీసర్ యం.రామకృష్ణ ఆహ్వాన మేరకు ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బాస్ హనుమంత నాయుడు పాల్గొని రామకృష్ణకు పూల బొక్కే ఇచ్చి,శాలువాతో ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్, శ్రీరాములు, ముని మౌర్య, చిన్న, కామేష్, అంజి మరియు తదితరులు ఉన్నారు.

## కందూరు ఆలయంలో కొనసాగుతున్న అన్నదానం



అడ్డాకుల, మార్చి 28( ప్రజాజ్యోతి)

దక్షిణ కాశీగా పేరుగాంచి కోరిన కోరికలు తీర్చే కల్ప వృక్షాలకు నిలయమైన కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో గత వారం రోజుల నుండి ఉచిత అన్నదానం కార్యక్రమం కొనసాగు తుంది. కందూరు జాతర ప్రారంభం కావడంతో ఉగాది పండుగ వరకు ప్రతిరోజు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. జాతరకు వచ్చిన భక్తులు రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని, కల్ప వృక్షాలకు పూజలు చేసి ఆలయంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భోజనాలు చేస్తున్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి28:

ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సమావేశంలో డిఎస్పి నల్ల పు లింగయ్య 2023 లో 31, 2024 లో 34, 2025 లో ఇప్పటిదాకా 7 ఎస్సీ ఎస్టీ కేసులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అయ్యాయని, వాటిలో 13 కేసులకు గాను 3 కేసులు చార్జిషీట్ కు రెడీగా ఉన్నాయని, 4 కేసులు విచారణ దశలో ఉన్నాయనీ, మరో 6 కేసులకు సంబంధించి డాక్యుమెంట్స్ రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం అందించడంలో బడ్జెట్ కారణంగా ఆలస్యం జరుగుతుందని సి సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న జిల్లా కలెక్టర్ కి తెలిపారు.బడ్జెట్ వచ్చిన వెంటనే రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లించే విధంగా చూస్తామని ఆమె చెప్పారు.సమావేశంలో గిరిజన సంఘం నాయకులు కిష్టా నాయక్ జిల్లా కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయించినా నేటికీ పనులు ప్రారంభం కాలేదని కలెక్టర్కు దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే బుడగ జంగాల సంఘం రాష్ట్ర నాయకులు కృష్ణయ్య మాట్లాడు తూ మక్తల్ లోని 5 వ వార్డు పరిధిలో 70 మంది దాకా ఉన్న బుడగ జంగాల పిల్లల కోసం అక్కడి సమీపంలో అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. బుడగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 5వేల బుడగ జంగాల కుటుంబాలు ఉన్నాయని, వారందరికీ పక్కా ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అయితే నిరక్షరాస్యత కారణంగా బుడగ జంగాల పై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు.స్పందించిన కలెక్టర్




మండలాల వారీగా బుడగ జంగాల కుటుంబాల వివరాలు సేకరించి ఆయా మండలాల తహసీల్దార్లకు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేయించాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ.. 1994లో జిల్లా కేంద్రం సమీపంలోని ఎర్రగుట్ట వద్ద దళితులకు ఇచ్చిన భూమి పట్టాలలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. అలాగే పళ్ళ మాల, పళ్ళ హరిజనవాడ లోని దళితులకు గతంలో ఇచ్చిన 2.28 ఎకరాల యాదగిరి రోడ్డులోని స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని, దళితుల కోసం ఎర్రగుట్ట మార్గంలోని ప్రభుత్వ స్థలంలో ఒక ఎకరా స్థలాన్ని స్మశాన వాటిక కోసం కేటాయించాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.అనంతరం ఏప్రిల్ మొదటి వారంలో జరిగే బాబు జగ్జీవన్ జయంతిని, రెండో వారంలో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వపరంగా ఘనంగా నిర్వహిం చేందుకు అధికారులు,ఆయా కుల సంఘాల సభ్యులు సమా వేశంలో నిర్ణయించారు.అవుతున్నాయని తెలిపారు.ఈ సమావేశం లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి అధికారి ఉమాపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ ఖలీల్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డి డబ్ల్యు ఓ జయ, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, గిరిజన సంక్షేమాధికారి శత్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# యువత,రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల మార్చి 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ,ఎస్టి బిసి,మైనారిటీ,ఈ బీ సీ/ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కలిపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.అర్హులైన అభ్యర్థులు 2025 ఏప్రిల్ 5 లోపు ఓ బి ఎం ఎం ఎస్ పోర్టల్ ద్వారా తమకు వర్తించే సంబంధిత కార్పొరేషన్లో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్పొరేషన్ల వారీగా పథకాల వివరాలు పోర్టల్లో పొందు పర్చబడినందున ,దరఖాస్తుదారులు జాగ్రత్తగా పరిశీలి ంచితమ అర్హతకు అనుగుణంగా పథకాన్ని ఎంచుకోవాల న్నారు. ఈ పథకానికి గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం రూ.1.50 లక్షల లోపు, పట్టణ, మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో రూ.2.00 లక్షల లోపు ఉండాలన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాలు, వ్యవసాయ సంబంధిత పథకాలకు 21-60 సంవత్సరాలు వయస్సు పరిమితిగా ఉండగా ,ఒక రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులకు ఈ పథకం అమలులో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు.దరఖాస్తుదారులు ఆధార్ కార్డు ,రేషన్ కార్డు,ఆదాయ ధృవీకరణ పత్రం,కుల ధృవీకరణ పత్రం, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో, వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్టా పాసు పుస్తకం,దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తుదారుని మొబైల్ నంబర్ వంటి అవసరమైన ధృవపత్రాలు ఉండాలని సూచిం చారు. స్వయం ఉపాధికి ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంకు రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూనిట్ ధర రూ.50,000/- లోపు ఉంటే 100% రాయితీ,రూ.50,001-రూ.1,00,000వరకు



90% రాయితీ,10% బ్యాంకు రుణం,రూ.1,00,000-రూ.2,00,000 వరకు 80% రాయితీ, 20% బ్యాంకు రుణం, రూ.2,00,000-రూ.4,00,000 వరకు 70% రాయితీ,30% బ్యాంకు రుణం లభిస్తుం దని తెలిపారు. మైనర్ ఇరిగేషన్ పథకాల కోసం బ్యాంకు రుణం లేకుండా 100% రాయితీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దరఖాస్తు ను ఓ బి ఎం ఎం ఎస్ పోర్టల్ నుంచి డౌన్లోడ్ చేసుకుని అవసరమైన ధృవపత్రాలతో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి లేదా మున్సిపల్ కమిషనర్కు సమర్పించాలన్నారు.అభ్యర్థులు ఏవైనా సందేహాల నివృత్తి కోసం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాల యం లేదా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం ను సంప్రదించాలని సూచించారు.

# టీజీ ఆర్ జె సి సెట్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**– బీచుపల్లి గురుకుల బాలుర విద్యాలయం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కన్వీనర్ బి శ్రీనివాస్ ప్రకటన**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 28:**

టి జి ఆర్ జె సి సెట్ 2025వ సం"ప్రవేశాల కోసం పదవ తరగతి బాల బాలికలు దరఖాస్తులు చేసుకోవచ్చని బీచుపల్లి గురుకుల బాలుర విద్యాలయం జూనియర్ కళాశాల,ప్రిన్సిపాల్ కన్వీనర్ బి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, గ్రూపులకు గాను ప్రవేశ అర్హత పరీక్ష కోసం ఆసక్తిగల పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. బాలికలు బాలురు కలిపి35 తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. ఇందుకోసం టీజీఆర్ జేసీ.సిజిజి.గవర్నమెంట్. ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు.రూ 200 రూపాయలతో దరఖాస్తు రుసుముతో 24 మార్చి 2025 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్ష ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక విధానం ఉంటుందని తెలిపారు. తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సిహెచ్ రమణ కుమార్ నేతృత్వంలో ప్రవేశ పరీక్ష మే 10 2025 శనివారం రోజున ఉంటుందని తెలిపారు. మార్చిలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు అని కోరారు.వివరాలకు 040-24734899 ఈ నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.బీచుపల్లి 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న బాల బాలికలు టీజీ ఆర్ జె సి సెట్ -2025 ఇంటర్ మొదటి విద్యా సంవత్సరం కోసం దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ గురుకుల బాలుర పాఠశాల



కళాశాల ప్రధాన చార్యులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ బి శ్రీనివాస్ బాలబాలికలను కోరారు. తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం కోసం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని బాలికలకు బాలానగర్ బాలురకు బీచుపల్లి జూనియర్ కళాశాలలో ప్రవేశ పొందే అవకాశం ఉందన్నారు. ఈనెల 24 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష 10/05/2025 రోజున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్ష కొనసాగుతుందని వివరించారు.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఇండియన్ ఆర్మీకి ఎంపికైన మట్టిలో మాణిక్యాలు మన తాటికుంట బిడ్డలు

**గద్వాల మార్చి 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో బోయ దుబ్బోని బాయి కుటుంబంలో ఇద్దరికీ ఇండియన్ ఆర్మీ సోల్జర్ ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. వివరాల్లోకి వెళ్తే జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన బోయ దుబ్బోని బాయి బుడ్డన్న కుమారుడు డిబి సందీప్ కుమార్, బోయ దుబ్బోని బాయి ఆంజనేయులు కుమారుడు డిబి కుమార్ నాయుడు ఇద్దరు కూడా ఇండియన్ ఆర్మీ సోల్జర్గా ఎంపిక అయ్యారు. తండ్రి వ్యవసాయదారులైనప్పటికీ దేశ సేవకు మించిన సేవ లేదన్న సంకల్పంతో ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ కష్టపడి చదవమని ప్రోత్సహిస్తూ చెప్పిన వీరి అన్నగారైన దుబ్బోని బాయి ఆంజనేయులు సివిల్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. వీరి స్ఫూర్తితో,వీరీ ప్రేరణతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, దేశసేవ చేయాలన్న సంకల్పంతో, కృషి, పట్టుదలతో చదివి ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల దేశ సేవ చేసే భాగ్యం కలిగినందుకు మా అన్న, మా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో



ఎంపికైనందుకు ఎంతో గర్వంగా ఉందిఅని, భవిష్యత్తులో కూడా వీరి ప్రేరణతో విధి నిర్వహణలో కూడా బాధ్యత యుక్తముగా పనిచేస్తామని, ఉద్యోగాలకు ఎంపికైనందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు గ్రామ పెద్దలు అన్నగారు డిబి ఆంజనేయులు సివిల్ కానిస్టేబుల్ అభినందనలు తెలుపుతూ సన్మానం చేయడం జరిగింది.

# రంజాన్ మాసం మత సామరస్యాన్ని పెంపొందిస్తుంది ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి






**నాగర్కర్నూల్, మార్చి 28 ప్రజా జ్యోతి**

రంజాన్ మాసం సమాజంలో మత సమరస్యాన్ని, సంతోషాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి ఆధ్వర్యం లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన ముస్లిం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిష్టతో కఠిన ఉపవాసాన్ని ఆచరిస్తారని, రంజాన్ మాసం సమాజంలో మత సామరస్యాన్ని పెంపొందిస్తుందని,కుల మతాలకు అతీతంగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ప్రత్యేక నిధులు కేటాయించి వారి సంక్షేమం కొరకు అన్నివిధాలా తోడ్పడుతుందని అన్నారు. మైనారిటీలకు 200 కుట్టు మిషన్లు ప్రభుత్వం తరఫున అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్ శ్రీను, ఆర్.డి.ఓ, ఎమ్మార్వో, డిఎస్పి,ఎస్.ఐ, మున్సిపల్ కమిషనర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, తిరుపతి గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ జములమ్మ,పరశురామ స్వామి దేవాలయ హుండీ లెక్కింపు



**గద్వాల మార్చి 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

శ్రీ జమ్ములమ్మ మరియు పరశురామస్వామి దేవస్థానము యందు హుండీల లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకురాలు వెంకటేశ్వరి (గద్వాల డివిజన్), ఆలయ కార్య నిర్వాహ ణాధికారి ఆర్.పురెంధర్ కుమార్, ఆలయ చైర్మన్ శ్రీవెంకట్రాములు, ఆలయ కమిటీమెంబర్లు, యునియన్ బ్యాంకు అధికారులు శ్రీకాంత్ రెడ్డి, ఎస్.సుధాకర్, ప్రమోద్- ఆఫీస్ అసిస్టెంట్, భక్తులు, ఆలయ సిబ్బంది,ఎస్ వి ఎస్ సేవా సంఘం నిర్వాహకులు, అభిలాష్ గ్రూప్ సమక్షంలో నిర్వహించగా "65" రోజులకు గాను, రూ" 27,78,778"లు మాత్రమే ఆదాయం వచ్చినదని, ఇందులో నోట్ల ద్వార రూ:25,45,700లు రాగా, నాణెముల ద్వార రూ:2,33,078లు వచ్చినది. మొత్తం హుండీ లెక్కింపు ద్వార రూ:27,78,778 లు మాత్రమే" వచ్చినదని, మిశ్రమ బంగారం గ్రా.27-000లు,మిశ్రమ వెండి గ్రా.640లు వచ్చినదని తెలిపారు .ఇట్టి హుండీ లెక్కింపుల యందు గత సంవత్సరం ఇదే సమయానికి గాను రూ" 27,28,039 లు వచ్చినది. ప్రస్తుతం గత సంవత్సరంకంటే హుండీల ద్వారా ఆదాయము రూపాయలు సుమారు రూ" 50,739 లు అధికంగా వచ్చినదని ఈవో సురేందర్ కుమార్ తెలియజేశారు.

## శ్రీ జమ్ములమ్మ క్షేత్రాన్ని దర్శించుకున్న సంస్థానాధీశుల వంశస్థులు



**గద్వాల మార్చి 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి క్షేత్రాన్ని గద్వాల సంస్థానాధీశుల వంశస్తులైన శ్రీకృష్ణరాం భూపాల్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ చైర్మన్ వెంకట్ రాములు, ఈవో పురందర కుమారు,పూజారులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు,శేష వస్త్రం అందజేశారు.

## నేడు మల్దకల్ గ్రామపంచాయతీ నందు వార సంత వేలం

**గద్వాల మార్చి 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ నందు 2025-26 సంవత్సరానికి నేడు వార సంత వేలం నిర్వహించబడును. ఆసక్తి గలవారు, వేలం పాటలో పాల్గొన దలచినవారు రూ.50000లు గ్రామ పంచాయతీ మల్దకల్ పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ తీసి,గ్రామ పంచాయతీ యందు దరఖాస్తు చేసుకోగలరు. ఈ వేలం పాట కనీస మద్దతు ధర-రూ.4,06,266 లు ఉందని,గ్రామ పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

# అడ్డాకుల ముస్లింలకు ఇఫ్తార్ విందు



అడ్డాకుల. మారుతి 28 (ప్రజాజ్యోతి)

రంజాన్ పండుగ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని అడ్డాకుల మండల కేంద్రంలోని మసీదులో శుక్రవారం రాత్రి అడ్డాకుల రామ చంద్ర రెడ్డి (దొర)దత్తపుత్రుడు సింగిరెడ్డి సాయి కృష్ణా రెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సోమనాద్రి

-ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం నాకు చాలా సంతోషంగా ఉంది



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 28:

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఎర్రవల్లి చౌరస్తాలోని మస్జీద్ పెద్దలు ఏ,రహేమానియ శుక్రవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని పోతురాజ్ శంకరమ్మ చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ పోతురాజ్ సోమనాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం.నెల రోజుల పాటు ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఈరంజాన్ మాసంలో చేయడంతో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసే అవకాశంకల్పించినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అని సోమనాద్రి తెలపడం జరిగింది మత పెద్ద ఇక్రమ్ ఆధ్వర్యంలో ప్రార్థన చేసి ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ పట్టివేత

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి28:

నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు సాయంత్రం అందాజా 05:00 గంటలకు దామరగిద్ద పోలీస్ వారు పెట్రోలింగ్ చేస్తుండగా దామరగిద్ద పి.హెచ్.సి మలుపు దగ్గర ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేని ఇసుకలోడుతో గల టిప్పర్ వస్తుండగా దాన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి అట్టి టిప్పర్ యొక్క ఓనర్ రమేష్ ను మరియు టిప్పర్ డ్రైవర్ అయిన వెంకటేష్‌ను మరియు అట్టి టిప్పర్ నంబర్ TG 38 T 2277 డ్రైవర్ ఓనర్లపై దామరగిద్ద ఎస్సై పి. రాజు గారు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి28:

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా పరిషత్ కార్యాలయ డిప్యూటీ సీఈవో జ్యోతి పదవి విరమణ కార్యక్రమం జిల్లా కేంద్రానికి సమీపం లోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో శుక్రవారం ఎంతో ఆర్భాటంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై డిప్యూటీ సీఈవో జ్యోతి జిల్లాకు అందించిన సేవలను గుర్తు చేశారు. ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, కానీ ఉద్యోగ పరంగా మనం ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయన్నారు. జ్యోతితో కలిసి తాను గత 8 నెలల నుంచి పనిచేశానని, అయితే తాను ఇక్కడికి వచ్చిన కొత్తలో డి ఆర్ డి ఏ, డిపిఓ, జెడ్పి సీఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆయా ఇన్చార్జి బాధ్యతలను జ్యోతి సమర్థవంతంగా నిర్వహించిందని కలెక్టర్ కొనియాడారు. స్పెషల్ ఆఫీసర్ గా కూడా ఆమె ఎంతో నిబద్ధతతో పని చేసిందన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబానికి కూడా సమయం ఇవ్వాలని సూచించారు. ఎప్పుడూ ఇక్కడికి వచ్చినా కలిసి వెళ్లాలని చెప్పారు. ఈ పదవి విరమణ కార్యక్రమాన్ని వచ్చిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడు తూ. గద్వాల్‌లో తాము విద్యాభ్యాసం చేసే బాల్య దశలో జ్యోతి తో ఉన్న సన్నిహితాన్ని గుర్తు చేశారు. జ్యోతి తన కంటే ఒక సంవత్సరం సీనియర్ అని, అప్పట్లోనే ఆమె ఎంతో ధైర్యశాలి అని ఆయన తెలిపారు. ఎంతో కష్టపడి ఆమె జెడ్పీ సీఈవో స్థాయికి వెళ్లిందన్నారు. ఇంతకు ముందు గద్వాల లోనే పని చేయాలని తాను జ్యోతి అక్కను కోరినా. నారాయణపేటను



ఎంచుకొని ఇక్కడికి వచ్చింద న్నారు. అంతకు ముందు పలువురు జిల్లా అధికారులు, ఎంపిడివోలు, ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో డిప్యూటీ సీఈవో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో ఆమె చూపిన నిబద్ధత, చిత్తశుద్ధిని వారంతా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్. పి. చైర్మన్‌లు వనజ, బండారు భాస్కర్, కలెక్టరేట్ ఏవో జయసుధ, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ యోగానంద్, డి ఎ వో జాన్ సుధాకర్, పి ఆర్ ఈ ఈ హీర్యా నాయక్, డీ ఈ ఓ గోవిందరాజులు, డి ఎల్ పి ఓ సుధాకర్ రెడ్డి, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, డి పి ఆర్ ఓ ఎం .ఏ. రషీద్, బీసీ సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్, సాంఘిక సంక్షేమ అధికారి ఉమా పతి, ఎంపీడీవోలు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూ ముస్లిం ఐక్యతకి ప్రతీక ఇఫ్తార్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

– రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్

జడ్చర్ల : మార్చి 28 (ప్రజా జ్యోతి)

పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సమైక్యత భావాన్ని పెంపొందిస్తాయని ఇలాంటి సమైక్య భావం రాష్ట్ర ప్రగతికి నిదర్శనమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. శు క్రవారం జడ్చర్ల పట్టణంలోని చంద్ర గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింల ప్రత్యేక ప్రార్థనల అనంతరం కొత్వాల్ కు ఎమ్మెల్యే ఖర్జూరపండు ఉపవాస విరమణ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ కుల, మతాలకు అతీతంగా భారతీయులు అంతా ఒక్కటేన నే సమైక్యత భావన దేశ,రాష్ట్ర ప్రగతికి పూతం ఇస్తుందన్నారు. విందుకు హాజరైన ముస్లిం సోదరులకు ఆయన ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఇఫ్తార్ విందులను జరుపు కోవడం సంప్రదాయంగా వస్తోందన్నారు. పట్టణ ప్రజలకు విధిస్తున్న ఈద్గా సమస్యను కబ్రస్థాన్ సమస్యను అతి త్వరలోనే పరిష్కరిస్తానని



ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ రబ్బాని ఇస్తే కార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మినాజ్, నిఖిల్ రెడ్డి కౌన్సిలర్ రహీం, హర్షాద్, ఫహాద్, ఇంతియాజ్ బాబా, ఫక్రుద్దీన్, సర్ఫరాజ్, నిత్యానందం, కుమ్మరి రాజు, బుక్క వెంకటేశం, వెంకటయ్య, కాజా లిముద్దీన్, సయ్యద్ అహ్మద్ ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహమ్మద్ ఆసిఫ్ ,మహమ్మద్,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# గ్రీన్ టీఎంటీ బార్‌ను ట్రిమెట్రో గ్రూప్‌కు అందజేసిన ఆర్స్ స్టీల్

ముషీరాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి) :

స్థిరమైన మౌలిక సదుపాయాల వైపు ఒక మార్గదర్శక దశలో, ఆర్స్ స్టీల్ ఒడిశాలోని భువనేశ్వర్లో ఎపిక్ గ్రూప్ యొక్క స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ తయారీ సౌకర్యం నిర్మాణానికి భారతదేశం యొక్క మొట్ట మొదటి గ్రీన్ టీఎంటీ బార్‌ను ట్రిమెట్రో గ్రూప్‌కు విజయవంతంగా అందించింది. ఇది భారతదేశ నిర్మాణ రంగంలో ఒక ప్రధాన మైలురాయిని పర్యావరణ అనుకూలమైన భవన నిర్మాణ పద్ధతులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని కలిగి ఉన్న నెట్-జీరో లక్ష్యాలపై దాని నిబద్ధతను సూచిస్తుందని ఆర్స్ స్టీల్ ప్రతినిధి అశ్వని కుమార్ భాటియా, ఎపిక్ ప్రతినిధి రంజన్ మహంతి చెప్పారు. ఎపిక్ గ్రూప్ భారతదేశంలో హరిత ఉత్పాదక సదుపాయాన్ని ఏర్పరచుకోవడానికి 377 కోట్లలో పెట్టుబడి పెడుతోంద న్నారు. ఆర్స్ స్టీల్ యొక్క అల్ట్రా తక్కువ ఉద్గార టీఎంటీ బార్ల వాడకం, ఇండస్ట్రియల్ తయారీకి డెకార్బోనైజింగ్ చేయడానికి అంకితమైన టెక్నాలజీ-నడిచే స్టార్టప్ సెంట్రా వరల్డ్ చేత మద్దతు ఇవ్వబడిందన్నారు. గ్రీన్ స్టీల్ ను నిర్వచించడంలో భారతదేశం యొక్క ప్రత్యేక నాయకత్వం ఈ ప్రాజెక్టులో హైలైట్ చేయబడిందన్నారు. జాతీయ ప్రమాణాల





ప్రకారం, తక్కువ ఉద్గార తీవ్రత కలిగిన ఉక్కు 5 స్టార్ రేట్ గా ఆర్స్ స్టీల్ అర్హత సాధిస్తుందన్నారు. ఆర్స్ స్టీల్ యొక్క టీఎంటీ బార్‌లను జాతీయ సగటు కంటే నాలుగు రెట్లు పచ్చగా చేస్తుందని, వాటిని దేశంలో అత్యల్ప ఉద్గార ఉక్కు ఉత్పత్తిదారులలో ఉంచుతుందన్నారు. ఆర్స్ స్టీల్ యొక్క గ్రీన్ స్టీల్‌ను ఎంచుకోవడం ద్వారా, ఎపిక్ గ్రూప్ వారి భవనం యొక్క మూర్తీభవించిన కార్బన్ ఉద్గారాలను సుమారు 20 శాతం తగ్గించిందని తెలిపారు.

# మాజీ సర్పంచుల పోస్టు కార్డు ఉద్యమంపెండిగు బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రికి మాజీ సర్పంచులు పోస్టు కార్డు ద్వారా వినతి

**-రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్**




జడ్చర్ల : మార్చి 28 ప్రజాజ్యోతి

తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దితే ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయ కుండా 16 నెలలుగా సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర స్థాయి పోస్టు కార్డు ఉద్యమాన్ని మహబూబ్నగర్ జిల్లా, జడ్చర్ల మండల కేంద్రంలో పోస్టాఫీసు దగ్గర సర్పంచులతో కలిసి ముఖ్యమంత్రికి పెండిగు బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డులు పంపారు. అనేక నిరసనలు, ఉద్యమాలు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, సర్పంచులను పట్టించుకోక ఆర్థికంగా కుదేలు చేసిందని ద్వజమెత్తారు ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని సర్పంచుల పోస్టుకార్డు ఉద్యమంనకు రాష్ట్ర కార్యవర్గం శ్రీకారం చుట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు .శాంతి యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను పోలీసు వారిచే అణిచి వేయడం తగదని అన్నారు.అక్రమ అరెస్టులకు నిరసనగా పోస్టు కార్డు ద్వారా సర్పంచుల యొక్క గోస ముఖ్యమంత్రి గారికి తెలియ జేయడమే లక్ష్యంగా సర్పంచులందరూ పాల్గొన్నట్లు తెలిపారు. అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడంలేదు అని అడిగారు. హంగులు, ఆర్భాటాలకు, ప్రకటనల ద్వారా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ,ఆదర్శవంతంగా గ్రామాలను తీర్చిదిద్దిన సర్పంచులను అరెస్టు చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తెలంగాణ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపుణిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మండల సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మండల కార్యదర్శి రవీందర్ రెడ్డి, షంషీర్, ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కోసం కమిటీ సభ్యులంతా ఒప్పుకోవాలి

- ఎంపీడీవో ఆఫీస్ ముందు కుంటి అంజయ్య నిరసన
- ముగ్గురు సభ్యులు ఒప్పుకోవడం లేదని బైఠాయింపు
- ఇళ్ల ఎంపికలో కమిటీ సభ్యుల అవకతవకలు
- వివరాలు పరిశీలించి న్యాయం చేస్తామన్న ఎంపీడీఓ



యాచారం, మార్చి 28 (ప్రజాజ్యోతి):

ఇందిరమ్మ కమిటీ సభ్యుల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అవకతవకలు జరిగాయని ఓ వ్యక్తి నిరసనకు పూనుకున్నారు. మండల పరిధిలోని గుణగల్ గ్రామానికి చెందిన కుంటి అంజయ్య అనే వ్యక్తి శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చొక్కా విప్పేసి నిరసన వ్యక్తం చేశాడు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో తనకు న్యాయం చేయాలని లేదంటే ఇక్కడి నుంచి ససేమిరా కదిలేది లేదని పట్టు వదలకుండా భీష్మించుకొని అక్కడే బైఠాయించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక కోసం ఐదు మంది కమిటీ సభ్యుల్లో ఇద్దరు మాత్రమే ఒప్పుకున్నారని మరో ముగ్గురు ఒప్పుకోలేదని తన బాధను వెల్లడించారు. ఒప్పుకోని ముగ్గురు సభ్యుల్లో ఇద్దరు మహిళా సభ్యులు ఉన్నారని పేరుకు మాత్రం మహిళలు సభ్యులే అయినా మహిళలకు బదులుగా వారి కుమారులు సమావేశాలకు వస్తుంటారని అన్నారు. సమావేశాల్లో సంతకాలు మాత్రమే మహిళలు పెడతారని మహిళలకు బదులుగా సమావేశాల్లో వారి కుమారులు పాల్గొంటారని తన పేరును ఒప్పుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత రేకుల .ద్వారా ఇల్లు నిర్మించుకున్నానని తనకు ఇందిరమ్మ ఇల్లు కావాలని తనకంటే నిరుపేద వికలాంగులు ఎవరైనా ఉంటే వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు. కమిటీ సభ్యులంతా ఇందిరమ్మ ఇల్లు కోసం ఒప్పుకోవాలని ఇందిరమ్మ కమిటీ సభ్యుల ద్వారా పేదలకు న్యాయం జరిగేలా ఉండాలని కోరారు. ఇంతలోనే ఎంపీడీవో నరేందర్ రెడ్డి నిరసన వ్యక్తం చేస్తున్న అంజయ్య వద్దకు వచ్చి గ్రామంలో పరిశీలన అనంతరం అంజయ్యకు న్యాయం చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జితో నిరసన

చేవెళ్ల మార్చి 28(ప్రజా జ్యోతి):




వక్ఫ్ (సవరణ) బిల్లుకు వ్యతిరేకంగా నిరసనగా రంజాన్ చివరి శుక్రవారం జుమా ప్రార్థనలకు వెళ్లే ముస్లింలు కుడి చేతికి నల్లటి బ్యాండ్ ధరించాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కోరింది. ఈ నేపథ్యంలో శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని సిపిఐ కాలనీలో గల మస్జిద్-ఎ-ఇబ్రహీంలో స్థానిక యువకులు, కమిటీ సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ బిల్లును సవరణ చేయడం సరికాదని తెలిపారు. ముస్లింల మసీదులు, ఈద్ గాహ్‌లు, మదర్సాలు, దర్గాలు, ఖబరస్తాన్‌ల ఉనికి కనమరు గయ్యేలా కేంద్రం తీసుకువస్తున్న సవరణలను వెంటనే వెనక్కి తీసు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మౌలానా అక్తర్ ఆలం, లియాఖత్ , రఫీ, ఫరీద్, సమీరుద్దీన్, అజ్జర్, మోసిన్, ఇలియాస్, వజీర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నాగర్ కర్నూల్-మార్చ్ 28-ప్రజా జ్యోతి



నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం పాలెం ఈద్గా సమీపం లో ప్రధాన రహదారిపై శుక్రవారం ఉదయం కారు బోల్తా పడిన ఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. అందు కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదు నుంచి తన అత్తగారు ఊరైన నాగర్ కర్నూల్ లు కారులో వస్తున్న క్రమంలో పాలెం సమీపంలోని ఈద్గా వద్ద కుక్కను తప్పించే క్రమంలో హైదరాబాద్ గన్ బజార్ కు చెందిన మిర్జా అస్లమ్ బేగ్ (42) కారు బోల్తా పడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ సమయంలో కారులో భార్య షబానా బేగంతో పాటు కుమారుడు సుభాన్ బేగ్, కూతురు అప్రాఖానంలు ఉన్నారు. ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా తీవ్రంగా గాయపడిన అస్లంబేను నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి 108 సహాయంతో తరలించగా అప్పటికే అస్లం బేగ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఫిర్యాదు మేరకు బిజినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులను చితకబాధితున్న పీఈటీని సస్పెండ్ చేయాలి

**– డీబీఎస్ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్ డిమాండ్**

హైదరాబాద్, మార్చి 28 (ప్రజా జ్యోతి):



అకారణంగా చిన్నపిల్లలను చితకబాదుతున్న కూత్బులాపూర్ లోని తెలంగాణ మైనారటి రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ పీఈటీ నవీన్ ను సస్పెండ్ చేయాలని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (డీబీఎస్ఎఫ్) రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ మూడు రోజుల క్రితం 9వ తరగతి స్టూడెంట్స్ చెవుల మీద కొడితే రక్తం కూడా వచ్చిందన్నారు. గతంలో కొట్టినట్టే మళ్ళీ విద్యార్థుల మీద రౌడీ ఇజం చూపిస్తున్నాడని ఇతని మీద స్టూడెంట్స్ పేరెంట్స్ మండి పడుతున్నారు. స్కూల్లో పిల్లలను ఇష్టం వచ్చినట్టు కొడుతున్నాడని 2013లో కే.పీ.హెచ్.బీ ఇతని మీద కేసు కూడా పెట్టారన్నారు.

# తైబజార్ ను 11లక్షల 20 వేలకు దక్కించుకున్న బేగరి శ్రీనివాస్

చేవెళ్ల మార్చి 28(ప్రజా జ్యోతి):



చేవెళ్ల పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం రంగా రెడ్డి జిల్లా ప్రత్యేక అధికారి పి.శ్రీధర్ చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ యం.పూర్ణ చందర్ సమక్షంలో చేవెళ్ల మార్కెట్ తైబజార్ 2025-2026 వేలంపాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో 4 గురు వేలం దారులు పోటీలో పాల్గొన్నారు. హెూరా హెూరీగా వేలంపాట కొనసాగింది. 11 లక్షల 20 వేల రూపాయలకు తైబజార్ ను బేగరి శ్రీనివాస్ సొంతం చేసుకున్నాడు. ఏప్రిల్ 1-04-2025 నుంచి 31-03-2026 వరకు తైబజార్ కూరగాయల మార్కెట్ యందు వ్యాపారములు కొనసాగించే వారి నుంచి నిర్ణీత ఫీజులు వసూలు చేయవచ్చని తెలిపారు. అనంతరం ప్రత్యేక అధికారి ధ్రువపత్రాన్ని శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్, మున్సి పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ ను కలిసిన దూబే కాలనీవాసులు




**శేరిలింగంపల్లి, మార్చి 28 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి పరిధి దూబే కాలనీలోని 10 మీటర్ల రోడ్డును లింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డుకు అనుసంధానం చేయాలని దూబే కాలనీవాసులు హైడ్రా కమిషనర్ ను కోరారు. శుక్రవారం దూబే కాలనీ వాసులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను సికింద్రాబాద్ లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అంజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. దూబే కాలనీ 111 సర్వే నెంబర్ లోని 10 మీటర్ల దూరంలో ఉన్న రోడ్డుతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, కొన్ని సార్లు రోడ్డు రద్దీగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డుకు మా కాలనీ రోడ్డుకు అనుసంధానం చేస్తే ప్రయాణం సాఫీగా సాగేందుకు వీలుంటుందని కోరారు. దీనికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే రోడ్డును పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని కాలనీవాసులు తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో కాలనీ గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కాలనీ వాసులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

**- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్**




**కల్హే ర్. 28.మార్చ్. ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ వాటి ద్వారా మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్ సౌత్ మార్ట్ బట్టల షాపు సమీపంలో మురికి కాలువ కల్వర్టును, బైపాస్ రోడ్డులోని భారత్ గ్యాస్ పక్క కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం పనులను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ మాట్లాడుతూ. నారాయణఖేడ్ శాసన సభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమ న్నారు. ప్రజల ప్రధాన అవసరాలైన సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యే కృషి చేస్తానన్నారు. పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

**- పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిది**
**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**- చేవెళ్లలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**చేవెళ్ల మార్చి 28(ప్రజా జ్యోతి):**

పేదింటి మహిళలకు అండగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం అండగా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే యాదయ్య కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం సహాయనిది చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. చేవెళ్ల మండలానికి చెందిన లబ్ధిదారులు 81 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు 81 లక్షల 9,396 విలువగల చెక్కులను అందజేశారు. అలాగే చేవెళ్ల మండలానికి చెందిన 62 మంది లబ్ధిదారులకు 29 లక్షల 79 వేల రూపాయల విలువగల సీఎం సహాయ నిది చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ఎంతో అండగా ఉంటుందన్నారు. అలాగే పేద ప్రజల ఆరోగ్యానికి భరోసాగా సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి,



చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగారి రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ డైరెక్టర్ మంగళి యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి,ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, మల్లేష్, గణపురం నరేందర్, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, కేసారం శ్రీనివాస్, సాయి రెడ్డి, నర్సింలు, శేఖర్, నర్సింలు, చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నరేందర్, వెంకటేష్, నరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, పొట్ట దయాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ టెంట్ హౌస్,ఈవెంట్ ఆర్గనైజషన్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల క్రాంతివనం రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఏఎస్ టెంట్ హౌస్, ఈవెంట్ ఆర్గనైజర్స్‌ను కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. నిర్వాహకులు కార్పొరేటర్ గారిని శాలువా కప్పి,పూలమాల వేసి సత్కరించారు. అనంతరం రంజాన్ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు.ధరలు విషయంలో వినియోగదరులు నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో షైక్ అఖిల్ పటేల్, అదిల్ పటేల్, జమీల్ పటేల్, మహమ్మద్ ఖదీర్, ఇర్ఫాన్ పటేల్, ఫర్హాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు ఇబ్బందులు లేకుండా వసతుల కల్పన: జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి):**




రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు వసతులను కల్పిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రత్యేక ప్రార్థనలు ,వేడుకల నిర్వహణకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలను జిహెచ్ఎంసి పరంగా కల్పిస్తామన్నారు.జోన్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారుల బృందం, మసీద్ ట్రస్ట్ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మసీదు వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టాలని ,పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు .వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ,గుంతలు పడ్డ రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు.రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో మసీదుకు ప్రార్థనలు చేసేందుకు ముస్లింలు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు.కాకతీయ హిల్స్ రోడ్ నెంబర్ 11 నుంచి శ్రావణి హాస్పిటల్ గుట్టల బేగంపేట్ వరకు అనుసంధాన రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని,నాణ్యతతో సకాలంలో పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. పనులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు.అలాగె మియాపూర్ లో ఉన్నటువంటి చెరువులు పెదకుడి చెరువు, పటేల్ చెరువు, కుడికుంట చెరువులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,ఏసిపి నాగిరెడ్డి,డిఈ శ్రీదేవి ,వైద్యాధికారి డాక్టర్ రవి ఏఈ ప్రశాంత్,ఈద్గా కమిటీ ప్రతినిధులు రియాజ్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**- తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం**
**- ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి**

కూకట్ పల్లి, మార్చ్ 28 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ను కొడంగల్ లో శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్ బైరాగి, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కూర యాదయ్య, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్ర ప్రసాద్, జర్నలిస్ట్ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ నాయకులు ఇ. బాబన్న తో పాటు జర్నలిస్టులు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, స్వరాష్ట్రం ఏర్పడ్డాక కూడా జర్నలిస్టులు తెలంగాణలో సమస్యల పై గళం విప్పారు. జర్నలిస్టుల సమస్యలను ఏ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఇప్పుడు డిజిటల్ మీడియా కూడా వచ్చిందని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఏప్రిల్ 13వ తేదీన హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో



నిర్వహించే తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమం కి ప్రతి జర్నలిస్టు హాజరై తమ అమూల్యమైన సందేశాన్ని అందించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే అందరి బతుకులు బాగుపడతాయని అనుకున్నామని, ఈ పదెళ్లలో తెలంగాణ విధ్వంసం అయిందని, ఇప్పటికైనా తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వి5 మొగులప్ప, జి 6 టివి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


---

# అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిధి ఓ వరం

**- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**

బాలానగర్, మార్చి 28 (ప్రజా జ్యోతి) :

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఓ వరమని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట కుచెందిన రఫీ యా బేగం, బాలానగర్ డివిజన్ల ప్రాంతానికి చెందిన బాతుల చంద్రకళ గొలుసుల నరసింహారావు, బాలానగర్ ప్రాంతానికి చెందిన పలువురు నిరుపేదలు అనారోగ్యంతో బారినపడి కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందలేక ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ చెందిన గొలుసుల నర్సింగరావు కు రూ. 60 వేల చెక్కు, మరియు మూసాపేట్ కు చెందిన రఫియా బేగం కు రూ. 60 వేల చెక్కు మరియు బాలానగర్ కు చెందిన బాతుల చంద్రకళ కు రూ. 60 వేల చెక్కులు మంజూరైయ్యాయి. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగా రూ. 1,80 వేలు మంజురు అయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్



చేతుల మీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం బాధిత కుటుంబాలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, సీనియర్ నాయకులు షకీల్, మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

---

# తనిఖీలు చేయాలంటే ముందు స్టార్ బావార్చి హోటలే టార్గెట్

**- హోటళ్లపై చాలా పెట్టుబడి పెట్టాం**
**- బదనాం చెస్తే కస్టమర్లు ఎలా వస్తారు**
**- తన హోటల్ ని నమ్ముకుని 20 మంది బతుకుతున్నారు**
**- హోటల్ నిర్వాహకుడు ఇఫ్రాన్ ఆరోపణ**

నందిగామ, మార్చ్ 28(ప్రజాజ్యోతి):

తనిఖీలు చేయాలంటే ముందు స్టార్ బావార్చి హోటలే టార్గెట్ చేస్తున్నారని హోటల్ నిర్వాహకుడు ఇఫ్రాన్ ఆరోపించారు. తనిఖీల పేరుతో తన హోటలను బదునం చేస్తున్నారని స్టార్ బావార్చి హోటల్ నిర్వాహకుడు ఇఫ్రాన్ శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వాపోయారు. తన హోటల్ పక్కన చాలా హోటల్స్ ఉన్నాయని కేవలం దురుద్దేశంతో మున్సిపల్ సిబ్బంది ఒక హోటల్లోనే తనిఖీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. సిబ్బంది సరాసరి తన హోటల్కు వచ్చి తనిఖీలు చేస్తే మిగతా హోటల్ సిబ్బంది జాగ్రత్త పడుతున్నారని చెప్పారు. ఇంతకు ముందు ఒకసారి తనిఖీలు చేసి తన హోటల్ పేరును చెడగొట్టే ప్రయత్నం చేశారని అన్నారు. అపరిశుభ్రంగా ఉందని ఫైన్ లు రాస్తున్నారని చెప్పారు. కుళ్ళిపోయిన పదార్థాలు ఉన్నాయని ఎలా నిర్ధారించారని ప్రశ్నించారు. ఏమైనా వాసన వచ్చిందా లేక ల్యాప్ కు పంపించి పరీక్షలు చేశారని అన్నారు. పెద్ద హోటల్ లో 10 కిలోల మాంసం కూడా తెచ్చి నిల్వ చేయకూడదా అని ప్రశ్నించారు. తన హోటల్ ను నమ్ముకొని 20 మంది బతుకుతున్నారని అన్నారు. పదే పదే తనిఖీలు వల్ల గిరాకీ దెబ్బతింటుందని వాపోయారు. హోటళ్లపై చాలా పెట్టుబడి పెట్టామని బదనాం చేస్తే కస్టమర్లు ఎలా వస్తారని అన్నారు.




మున్సిపల్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించి వస్తువులను చిందర వందరగా పడి వేశారని వాపోయారు. మున్సిపల్ సిబ్బంది ఇచ్చే సూచనలు పాటించేందుకు తన సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

---

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**- మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్**
**- ఎంపీడీవో నరేందర్ రెడ్డికి వినతి అందజేత**

యాచారం, మార్చి 27 (ప్రజాజ్యోతి):

వేసవికాలంలో ప్రజలు నీటి ఇబ్బందులను ఎదుర్కోకుండా వేసవిలో మరింత మెరుగైన నీటి సరఫరా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రవీందర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డికి మంచినీటి విషయమై వినతి అందజేశారు. మండలంలో ఉన్న 24 గ్రామ పంచాయతిలలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పాడైపోయిన బోరు మోటార్లు, బోర్లను బాగుచేయించి నీరు అందించాలని కోరారు. గ్రామాలలో సరఫరా అవుతున్న మిషన్ భగీరథ మంచి నీటికి అంతరాయం లేకుండా సరఫరా చేసే విదంగా పంచాయతీ కార్యదర్శులను, మిషన్ భగీరథ సిబ్బందిని ఆదేశించాలని కోరారు. గోగికార్ రమేష్, గోరిగే బీరప్ప, నడుకుడి కృష్ణ, పల్లపు నరేష్, నారిమల్ల రమేష్, కొండాపురం నాగరాజు తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

# రిపోర్టర్లను కార్యాలయంలోకి అనుమతి లేదని పోస్టర్ అతికించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.

కల్హే ర్. 28. మార్చ్. ప్రజా జ్యోతి



సిపిఐ , జిల్లా నాయకులు చిరంజీవి శుక్రవారం మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో కంగ్టి తాసిల్దార్ తమ కార్యాలయం ముందు అతికించిన పోస్టర్ జర్నలిస్టులకు ఆత్మగౌరవాన్ని కాల్చివేసింది రాజ్యాంగానికి నాలుగో స్తంభంగా పనిచేస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి పోస్టర్ అతికించడం మంచి పద్ధతి కాదన్నారు. తక్షణమే పై అధికారులు స్పందించి పనికిమాలిన పోస్టర్లు అతికించడం వంటి చర్యలు నిర్వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజాన్ని నిర్భయంగా బయట పెట్టే జర్నలిస్టులను ఇలా అవమానించడం పద్ధతి కాదని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళుతున్నది రిపోర్టర్లే కా వున జర్నలిస్టులు అధైర్య పడ గలను తమవంతు విధులను వహిస్తూ సిపిఐ పార్టీ తరపున సంఘీభావం తెలుపుతామని తెలిపారు.

# ఘనంగా గొట్టిముక్కల దేశాల్ జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**



కూకట్ పల్లి, మార్చి 28 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్ ) పుట్టిన రోజు వేడుకలు కూకట్ పల్లి లోని తన నివాసంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగాహాజరై దేశాల్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, పార్టీ కార్యక్రమంలో తరచుగా పాల్గొనాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్, ఫణి కుమార్, బచ్చుమల్లి, శివా చౌదరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేసిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, మార్చి 28 (ప్రజా జ్యోతి)**

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ బిఎస్ నగర్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఏఈ రాధాకృష్ణ స్థానిక నాయకులు ప్రజలతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజీ లేకుండా ప్రజలు కట్టబెట్టిన అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా ప్రజలతో మమేకమై వారి సలహా సూచనల మేరకు అభివృద్ధి పనులను ముందుకు తీసుకు పోవడం జరుగుతుందని అన్నారు. దానికి సహకరిస్తున్న ప్రజలు కూడా కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైనందున సంతోషంతో స్థానిక నాయకులు పూల మాలలతో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ను రాష్ట్ర నాయకులు కుతాడి రాములు సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎల్బీఎస్ నగర్ వెల్ఫేర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కుతాడి రాములు, శివశంకర్ గౌడ్, శంకర్, బెట్టు శీను, ముజ్జు, శ్రీనివాస్, గిరి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## చేవెళ్ల సబ్ రిజిస్టర్ వెంకటరమణకు సన్మానం



**చేవెళ్ల మార్చి 28(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల సబ్ రిజిస్టర్ డాక్టర్ దాసరి వెంకటరమణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం ఆయనను చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ మంగళ యాదగిరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సబ్ రిజిస్టర్ ను శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డు అందుకోవాలని మనస్ఫూర్తిగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి సాయికుమార్ రెడ్డి, కార్యాలయం సిబ్బంది డాక్యుమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

**రాయికోడ్ మార్చి 28 (ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని ఇందూర్ గ్రామంలో శ్రీ నల్లపోచమ్మ తల్లి బోనాల ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మ వారికి అభిషేకం,ప్రత్యేక పూజలు కార్యక్రమాలు చేశారు. మహిళలు పురవీధుల గుండా బోనాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సొసైటీ చైర్మన్ హనుమంతు, మాజీ ఎంపీటీసీ మహంకాళి, జిల్లా ఇన్చార్జి పిప్పడ్ పల్లి బీఎస్పీ మోహన్,గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన రాజేంద్రనగర్ కోర్ట్స్ న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షునిగా మామిడి మధుసూదన్ రెడ్డి

**మొయినాబాద్ ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి)**

ఆగస్టు 27 గురువారం జరిగిన ఎన్నికలలో మధుసూదన్ రెడ్డి ని న్యాయవాదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మిగతా పోస్టులకు అన్నిటికీ పోటీ జరగగా వాటిలో అధ్యక్షునిగా కాసోజు యాదగిరి ప్రధాన కార్యదర్శిగా బంధయ్య సంయుఖకార్యదర్శిగా జ్ఞానేశ్వర్ చారి మహిళా కార్యదర్శిగా అనిత కోశాధికారిగా లక్ష్మయ్య లైబ్రేరియన్ గా అమృత్ రెడ్డి స్పోర్ట్స్ కార్యదర్శిగా కిరణ్ అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా భగీందర్ సింగ్, యశ్వంత్ ,మహేందర్ రెడ్డి, రాజు ,రమేష్ గెలుపొందారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ కక్షిదారులకు న్యాయం జరిగేలా అదే విధంగా బార్ మరియు బెంచ్ సంబంధాలు అన్నివిధాలుగా సహకరించే విధంగా ఉంటానని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను, న్యాయవాది మామిడి మధుసూదన్ రెడ్డి,



## నీటి నిల్వ గుంతలతో భూగర్భ జలాల పెంపు ఎంపీడీవో నరేందర్ రెడ్డి

**- నీటి నిల్వ గుంతల (ఫాం పాండ్) పనుల పరిశీలన**

**యాచారం, మార్చి 28 (ప్రజాజ్యోతి):**

నీటి నిల్వ గుంతల పనుల్ని వేగవంతం చేసినట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 42 నీటి నిలువ గుంతల పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో చింతుల్లలోని ఫాం పాండ్ నీటి నిల్వ గుంతల పనుల్ని పరిశీలించారు. ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నీటి నిలువ గుంతల పనులు కొనసాగుతున్నాయని అన్నారు. కొలతల ప్రకారం మాత్రమే పనుల్ని నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎత్తయిన వాలు ప్రాంతాలలో నుంచి ప్రవాహాల ద్వారా వచ్చిన వర్షం నీరు ఈ గుంతల్లో నిల్వ ఉంటుందని పేర్కొన్నారు. నిలువ నీటి గుంతలతో బోరు బావుల్లో భూగర్భ జలాల నీటిమట్టం పెంచేందుకు నిలువ నీటి గుంతలు దోహద పడతాయని అన్నారు. నోరులేని మూగజీవాలు తమ దప్పికను తీర్చుకునేందుకు కూడా ఈ నిల్వ నీటి గుంతలు ఉపయోగ పడతాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఇంజనీరు శివశంకర్ రెడ్డి కూలీలు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ మోడల్ హౌస్ పరిశీలన ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సూచనలు.



**- గ్రామంలో సుమారు 100 ఇళ్ళ నిర్మాణానికి అనుమతులు...**
**- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతం.**
**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.**
**- హౌసింగ్ కార్పొరేషన్ పిడి మాణిక్యం.**

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 28**

ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం, ఇంటి నిర్మాణం చేపడితే ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు సరిపోతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతం అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ధర్మారం మోడల్ విలేజ్ లో రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మరియు హౌసింగ్ కార్పొరేషన్ పిడి మాణిక్యం పర్యటించారు. ఇందిరమ్మ మోడల్ విలేజ్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో సుమారు 100 ఇళ్ళ నిర్మాణానికి అనుమతులు రాగా ఇంటి నిర్మాణాలను జాగ్రత్తగా చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సూచనలు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు అందజేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సొంత ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహసిల్దార్ కృష్ణ ,ఎంపీడీవో ఉమాదేవి, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాష్ట్ర ఫిషర్ మాన్ కార్యదర్శి తలారి మల్లేష్ మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ వివిధ శాఖల అధికారులు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తొగుట మార్చ్ 28 (ప్రజా జ్యోతి):**

తొగుట మండలం జప్తిలింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పట్నం ఎల్లయ్య తండ్రి నరసయ్య గారికి 2,0,0000/ రూపాయల ఎల్ఓసి చెక్కును బాధితునికి వైద్య ఖర్చుల నిమిత్తం కొరకు దుబ్బాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుందని తెలియజేశారు. బాధిత కుటుం బాలను ఆదు కోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రిలీఫ్ ఫండ్తో పాటు ఎల్ఓసి నిరుపేద కుటుంబాలకు చెదోడువాదోడుగా నిలుస్తున్నాడన్నారు రాష్ట్ర



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తోగుట మార్చ్ 28 (ప్రజా జ్యోతి):**

మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో వెంకటేశ్వర దేవాలయం మెయిన్ రోడ్డు నుండి పోచమ్మ దేవాలయం దాకా 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అలాగే ఇందారమ్మ కమిటీ సభ్యులు కంకణాల బాలకృష్ణ గారి తండ్రి నవనీతం గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాల సంఘ నాయకులు కమిటీ హాల్ నిర్మించాలి అని వినతి పత్రం శ్రీనివాస్ రెడ్డి కి ఇచ్చారు తాను సానుకూలంగా స్పందించి తొందరలోనే చేపిస్తానని హామీ ఇచ్చారు లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పట్నం ఎల్లయ్య రెండు లక్షల ఎల్ ఓ సి అందజేయడం జరిగింది కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఒలపు నారాయణ, సీనియర్ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డనేటర్



విజయ్ రెడ్డి ( అమర్ ), ఇందిరామ్మ కమిటీ సభ్యులు పంది రాజు, వద్దే కిష్టయ్య, మహమ్మద్ షఫీ, నాయకులు చెలివెరి రాంరెడ్డి, కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటేషం, స్వామి, డైరెక్టర్ కృష్ణ,ముదిరాజు మాత్స సొసైటీ చేర్మెన్ నరేష్, మాల సంఘము పెద్దమనిషి రాములు, కాలేపు యాదగిరి, నాయకులు ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, సాజిద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

**తొగుట మార్చ్ 28 (ప్రజా జ్యోతి)**

ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సమరయస్యానికి ప్రతీక అని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకొని మండలంలోని వెంకట్రావుపేట లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ హయాంలో సర్వ మతస్తులకు అండగా నిలిచారని, రంజాన్ పండుగను రాష్ట్ర పండుగ గా గుర్తించడం జరిగిందన్నారు.. ఏటా రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందును ఇవ్వడంతో పాటు తోఫా ఇవ్వడం జరిగిందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన.. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాసం విరమింపజేశారు. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామరాస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల



మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు షాభాస్, షాదుల్, జహంగీర్, బి ఆర్ ఎస్ నాయకులు పిట్ల వెంకటయ్య, బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, ఈదుగాళ్ల పర్శరాములు, పాల లక్ష్మి నర్సయ్య గౌడ్, కొమురయ్య, లింగం, పులిగారి గణేష్, పులిగారి లక్ష్మణ్, కల్లెపు నరేష్, బెజ్జనమైన నవీన్, అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామంగా కొనసాగుతున్న సహాయక చర్యలు ఎస్.ఎల్.బి.సి ప్రత్యేకాధికారి శివ శంకర్

**నాగర్ కర్నూల్, మార్చ్ 28 ప్రజా జ్యోతి**

ఎస్ ఎల్ బి సి సహాయక ఖర్చులు నిర్విరామంగా కొనసాగుతున్నాయని,ఎస్ఎల్బీసీ ప్రత్యేకాధి కారి శివశంకర్ తోలేటి అన్నారు.శుక్రవారం ఎస్ఎల్బీసీ టన్నెల్ లోపల సహాయక చర్యలలో పాల్గొన్న సహాయక బృందాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్బిసి టన్నెల్ లోపల చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరంగా పనిచేస్తున్న సహాయక బృందాల సహాయక చర్యలను అభినందిస్తూ ఎట్టిపు వేగంతో సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులకు సూచించారు.జి.ఎస్.ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుండి 30 మీటర్ల వరకు భారీ కేడింగ్ చేసినట్లు జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, తెలీటల్,బాక్స్ క్రీవ్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.తెర్నల్ లోపల సహాయక చర్యలలో భాగంగా సొరంగంలో మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని,తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ తొలగిస్తూ,ఎప్పటికప్పుడు ఊట నీటిని పంపుల ద్వారా బయటికి తరలిస్తున్నట్లు వివరించారు.ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజన్ బయటకు తీసేందుకు సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సహాయక చర్యలు వేగవంతం చేసినట్లు ఆయన వివరించారు. ప్రమాద ప్రదేశం సమీపంలో ఉన్న పెద్ద పెద్ద బండ రాళ్లను బండరాళ్లను తొలగిస్తూ టీబీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్ ద్వారా కట్ చేస్తూ వాటి భాగాలను లోకో ట్రైన్ ద్వారా బయటికి తీస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ రఘునాథ్,ఆర్మీ అధికారులు,వికాస్ సింగ్,విజయకుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య కల్యాకుర్తి ఆర్డిఓ శ్రీ నివాసులు,ఎండి ఆర్ ఎఫ్ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి,ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి,దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర,జిఎస్ఐ అధికారి పంకజ్ తిరుగున్, హైడ్రాధికారి యజ్ఞ నారాయణ,జెపి కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి అదృశ్యం

**యాచారం, మార్చి 28 (ప్రజాజ్యోతి):**



కుటుంబ వ్యవహారాల్లో తలెత్తిన కలహాలతో ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన యాచారం ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. సిఐ నందీశ్వర్ రెడ్డి శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం యాచారం గ్రామానికి చెందిన పిల్లి రవి (35) వృత్తి డెకరేషన్ పనితో జీవనం కొనసాగిస్తున్నాడు. కుటుంబ విషయాల్లో తన భార్య లావణ్య (28) తన భర్త రవితో విభేదాలు మనస్పర్థలు ఎదురయ్యాయని ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం పెరిగిందని అన్నారు. గొడవతో మనస్పర్థలు పెరిగిన క్రమంలో గొడవను దృష్టిలో ఉంచుకొని ఈనెల 24న రవి తను పనిచేసే దుకాణం నుంచి వెళ్లిపోయాడని పేర్కొన్నారు. రవి కుటుంబ సభ్యులు కుటుంబీకుల ఇళ్లల్లో పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా రవి ఆచూకీ దొరకలేదన్నారు. రవి 5.2 అడుగుల ఎత్తు, నల్ల రంగులో ఉంటాడని ముఖం గుండ్రంగా ఉంటుందని ఆయన తెలుగు భాష మాట్లాడతారని తెలిపారు. మెరూన్ వైట్ కలర్ చెక్స్ షర్ట్, బ్లాక్ ప్యాంటు ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. రవి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేశారు.

## ఇఫ్తార్ విందులతో స్నేహ భావం పెరుగుతుంది

**– సబ్ ఇన్స్పెక్టర్ ముజఫర్ అలీ**




**మొయినాబాద్ మార్చ్ 28 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని మహమ్మద్ ఫెరోజ్, మమ్మద్ ఇమ్రోజ్, మహ్మద్ అఫ్రోజ్ సాయంత్రం ఇంటి వద్ద ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున రూబిందులో పాల్గొని ఉపవాస దీక్ష వదిలారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ ముజఫర్ అలీ వారితోపాటు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర మాసంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో 30 రోజులపాటు ఉపవాస దీక్షలు చేపడతారు. పండుగలను శాంతి యుతంగా నిర్వహించుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టినప్పుడు హిందువుల సైతం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి సోదరభావంతో ఉంటారని చెప్పారు,

## అనుమానా స్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ మృతికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలి

**రాయికోడ్ మార్చి 28 (ప్రజాజ్యోతి)**

ఈ నెల 25 వ తేదీ న అనుమాస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల రాయికోడ్ మండల ఎక్స్ రోడ్ చిమ్నాపూర్ రోడ్డులో పలువురు పాస్టర్ లు మరియు స్థానిక యువకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రైస్తవులు అంటే ఎవరికి హాని చేసే వాళ్ళు కాదు క్రైస్తవులు అంటే నిత్యం దేశం కోసం రాష్ట్రం కోసం దేశ నాయకుల కోసం ప్రార్ధనలు చేసేవారు. క్రైస్తవులు ఎప్పటికీ ఎవరికి హాని చేసేవాలు కారు అని తెలియజేస్తూ శాంతి యుతంగా ర్యాలీ నిర్వహించి 2 నిమిషలు మౌనం పాటించడం జరిగింది. వెంటనే అధికారులు విచారణ చేపట్టి పాస్టర్ మృతికి కారకులైన వారిని వదిలిపెట్టొద్దని అన్నారు.

## గిరిజన మహిళ అదృశ్యం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)



ఆసుపత్రికని వెళ్ళిన గిరిజన మహిళ అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. శుక్రవారం నర్సాపూర్ ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని జయరాం తాండకు చెందిన మెగావత్ బుజిలి (52) ఈ నెల 25 మంగళవారం నాడు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికని ఇంటి నుండి వెళ్లింది. బుజిలి కుమారుడు మెగవత్ కుమార్ ఫోన్ చేయగా ఆసుపత్రికి వచ్చానని బదులు చెప్పింది. మరి కాసేపటికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో కుమార్ తల్లికోసం వేతికసాగాడు. ఎంత వెతికిన ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లింగం వివరాలు వెల్లడించారు.

## పెరికేనా చలివేంద్రం ప్రారంభం రోజే ప్రజలు తాగిన నీరు

నిర్లక్ష్యం నీడలో చలివేంద్రం పట్టించుకోని గ్రామపంచాయతీ




యాలాల్ మార్చి 28 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం అగ్గనూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో లక్ష్మి నారాయణపూర్ చౌరస్తాలో తాగునీటి సౌకర్యం కోసం చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ప్రారంభించిన రోజు మాత్రమే ప్రజలకు చల్లటి తాగునీరు అందించడం జరిగిందని తర్వాత పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు కనీసం చలివేంద్రంలో చుక్క నీరు లేదు మనిషి కూడా కానరావడం లేదు ఆ చల్లవేంద్రాన్ని చూసి కొంతమంది వాహనదారులు దప్పికైనా వాళ్ళు మట్టి కుండలో తాగునీరు తాగాలన్న ఆశతో అక్కడికి వెళ్లి చూసిన కనిపించేది శూన్యం మాత్రమే అని అనిపిస్తుంది కాబట్టి చలివేంద్రాన్ని రద్దీ గుండె చౌరస్తాలో దిష్టిబొమ్మగా మారిన చలివేంద్రాన్ని చూసి వెళ్ళిపోతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

పరిగి, మార్చి 28 (ప్రజాజ్యోతి):



పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని శుక్రవారం పరిగి పట్టణంలో బృందావన్ గార్డెన్ లో ముస్లిం సోదరులకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇఫ్తార్ విందులో పాల్గొని సాయంకాల నమాజ్ ఆచరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ దాన ధర్మాలతో పేదవారు కూడ పండుగ సంతోషాలతో జరుకునేందుకు ఆదుకుం టారని అన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మీర్ మెహేముద్ అలి, మాజీ ఎంపీపీ సియర్ పాత్రికేయులు మీర్ యూసఫ్ అలి, మాజీ ఎంపిటీసిలు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్, మైనారిటీలపై దాడులు ఆపాలి పాస్టర్ను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయలి

మోమిన్ పెట్ మార్చి 28 ప్రజా జ్యోతి



అత్య వెనుక ఉన్న మతోన్మాద కుట్రలను వెలికి తీయాలి ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్ పాస్టర్ను హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్ అన్నారు దేశంలో రోజు రోజుకు క్రిస్టియన్ మైనార్టీలపై రోజు రోజుకు దాడులు హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతు న్నాయి. దాడులు వెనుక దాగి ఉన్న మతోన్మాద కుట్ర దారులను వెలికి తీసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర పాలకులను డిమాండ్ చే స్తున్నాము. భారతదేశం లౌకిక ప్రజాస్వామ్య దేశం, మత సమరసాన్ని కాపాడుదాం, భారత రాజ్యాంగా న్ని కాపాడుకుందాం. కొంతమంది కుట్ర దారులు, దేశద్రోహులు, దేశ వ్యతిరేకులు, రాజ్యాంగ వ్యతిరే కులు కావాలనే పక్కా ప్లాన్ ప్రకారం మత కలహాలు సృష్టించి రాజకీయ పబ్బం కోసం దాడులకు పాల్ప డుతున్నారు. ఈ పాలకులు, రాజ్యం కలగ జేసుకుని దాడులకు పాల్పడు తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని పాలకులకు డిమాండ్ చేస్తున్నా ము. పాలకులు చట్టాలను పటిష్టం గా అమలు చెయ్యాలి. లేనిచో పెద్ద ఎత్తున పోరాటాల కు పిలుపునిస్తామని అన్నారు.

## ఎన్కతలలో శనీశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు

మోమిన్పేట్ మార్చి 28 ప్రజా జ్యోతి )



ఉగాది రావడంతో శనివారం శని అమావాస్య కావడంతో భక్తులు శని అమావాస్య పురస్కరించుకొని 29వ తేదీన శనీశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని సామూహిక తైలాభిషేకంలో దొరుకు తాయని ఈవో నరేందర్ తెలిపారు గురువారం ఆయన మాట్లాడుతూ శని అమావాస్య పురస్కరించుకొని భక్తులు నల్ల నువ్వులు నల్ల వస్త్రము నువ్వుల నూనె సమర్పించి స్వామివారి అనుగ్రహం పొందగలరని ఈవో తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శని అమావాస్య రోజున భక్తులు తైలాభిషేకాలు చేసి మొక్కలు చెల్లించ గలరని అన్నారు మీనరాశి లోకి శని ప్రవేశిస్తున్నాడు ఈ మార్పు కర్ణాటక మరియు మీన మేష రాశిలకు ఏలినాటి శని అలాగే కర్ణాటక ధనరాశులకు అష్టమ అర్ధాష్టమా శని దోషాలు తొలగిపోవాలని తొలగిపోతాయని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు ఎందుకంటే శని పీడించే గ్రహం కాదు మనల్ని క్రమ శిక్షణలో పెట్టే గ్రహం మన కర్మ దగిన ఫలాన్ని మనకు ఇస్తాడని అన్నారు స్వామి వారిని ప్రార్థించి మన లో మార్పు తెచ్చుకుంటే చాలని ఏ దోషము పీడించ చదని అన్నారు అధిక సంఖ్య లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని భక్తులను కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తోనే క్రీడలకు ప్రోత్సాహం వి.జగదీశ్వర్ గౌడ్




- హైదరాబాద్ వేదికగా 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తాం..



శేరిలింగంపల్లి, మార్చ్ 28 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనసభసభాపతి గడ్డం ప్రసాద్ టీఎస్ కే డి ఎ అధ్యక్షులు, పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,కియో అధ్యక్షులు భరత్ శర్మ,వరల్డ్ బాక్సింగ్ చాంపియన్షిప్లో బాక్సర్ నిఖత్ జరీన్,ఓబీసీ దేవేలెప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్,లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్పోర్ట్స్ ను ప్రోత్సహించే విధంగా మండల స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయిలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని,క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ తెలిపారు.క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలు అందిస్తుందని,గడిచిన 10 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో ఇంతటి గొప్ప పోటీలు నిర్వహించు కోకపోవడం చాలా శోచనీయమన్నారు,దేశవ్యాప్తంగానే క్రీడలన్నింటికీ తెలంగాణ రాష్ట్రం సెంటర్ పాయింట్గా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ క్రీడలను నిర్వహించడం చాలా గొప్ప విషయ మని అన్నారు. బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి.ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ వేదికగా 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తామని అందుకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని శుక్రవారం ఉదయం తెలిపారని తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.ఈ పోటీల ద్వారా మన అథ్లెట్ల అంకితభావం, నైపుణ్యాన్ని భారత్ దేశం అంతటా కరాటే సమాజాన్ని బలోపేతం చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి క్రీడాకారులకు చాలా ప్రోత్సాహం అందిస్తున్నారని, కరాటే పోటీలను ఇంత గొప్పగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వరల్డ్ బాక్సింగ్ చాంపియన్షిప్లో బాక్సర్ నిఖత్ జరీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్, రఘునందన్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.